News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS చంద్రకాంత్

తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :291 | ఖమ్మం | గురువారం, డిసెంబర్ 5, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad


ఉదయం నిద్రలేవగానే అలికిడి.... కుర్చీలో కూర్చొని పత్రిక చదువుతుంటే కాళ్ల కింద భూమి స్వల్పంగా కదలిక... కళ్లు తిరిగినట్టై చేతిలోంచి పడిపోయిన మొబైల్... వంటింట్లో అప్పుడే సర్దిన పాత్రలు కిందపడిన శబ్దం... ఏమైందో తెలియక బయటకు పరుగులు తీసిన జనం... తెలుగు రాష్ట్రాల్లోని చాలా ప్రాంతాల ప్రజలు 55 ఏళ్ల తర్వాత భూప్రకంపనల ప్రభావాన్ని ప్రత్యక్షంగా చవిచూసి కలవరపడ్డారు. అనంతరం సోషల్‌మీడియాలో వెల్లువెత్తిన సందేశాల ప్రకంపనలతోనూ హడలిపోయారు.

## తెలుగు రాష్ట్రాలను వణికించిన భూకంపం

### 50 ఏండ్ల తర్వాత ఆ స్థాయిలో.. ములుగు కేంద్రంగా తెలంగాణలో భూకంపం

- రిక్టర్ స్కేలుపై 5.3 మ్యాగ్నిట్యూడ్ గా నమోదు
- ఉదయం 7.27 గంటలకు పలు సెకన్ల పాటు కంపించిన భూమి
- ములుగు జిల్లా మేడారం కేంద్రంగా భూ ప్రకంపనలు
- 40 కిలోమీటర్ల లోతు నుంచి రేడియేషన్
- ఏపీలోని పలు ప్రాంతాల్లోనూ
- విజయవాడలో 5 సెకన్ల పాటు ఎర్త్ క్వేక్

వివరాలు 2లో..





- కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులు
- కులగణనలో ఎందుకు పాల్గొనలేదు?
- ఏడాదిలోనే 55 వేల ఉద్యోగాలతో రికార్డు సృష్టించాం
- పదేళ్లలో చేయలేని ప్రగతిని.. పది నెలల్లో చేసి చూపించాం
- కోటి మంది మహిళల్ని కోటీశ్వరుల్ని చేస్తాం..
- ఉద్యోగాలు, రుణమాఫీపై ప్రధాని నరేంద్ర మోదీ చర్చకు సిద్ధమా!
- పెద్దపల్లి 'యువవికాసం' సభలో సీఎం రేవంత్‌రెడ్డి

# బీసీ ద్రోహులను బహిష్కరించండి

తెలంగాణలో గత పదేళ్లలో సాధించని ప్రగతి, సంక్షేమాన్ని తాము పది నెలల్లోనే చేసి చూపించామని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. ఏడాదిలోనే 55,143 ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసి రికార్డు సృష్టించామని స్పష్టం చేశారు. బుధవారం పెద్దపల్లిలో నిర్వహించిన 'యువవికాసం' సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. బీసీలకు రిజర్వేషన్లు పెంచేందుకు చేపట్టిన కులగణనలో కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ఎందుకు పాల్గొనలేదని ప్రశ్నించారు. ఇలాంటి బీసీ ద్రోహులను సామాజిక బహిష్కరణ చేయాలని పిలుపునిచ్చారు. మంథని నియోజకవర్గానికి కోకకోలా ఫ్యాక్టరీని తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. శాతవాహన యూనివర్సిటీకి ప్రభుత్వ ఇంజినీరింగ్, న్యాయ కళాశాలలు ఇచ్చే బాధ్యత తీసుకుంటానని ప్రకటించారు.

వివరాలు 2లో..



## ఇందిరమ్మ ఇండ్లకు ప్రత్యేక యాప్.. డిసెంబర్ 6 నుంచి లబ్ధిదారుల ఎంపిక




సీఎం రేవంత్‌రెడ్డి చేతులమీదు గా రేపు ఇందిరమ్మ ఇండ్లకు ప్రత్యేక యాప్‌ను ప్రారంభిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివా సరెడ్డి తెలిపారు. మీడియాతో ఆయన మాట్లాడారు. ఎల్లుండి నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైన లబ్ధిదారుల ఎంపిక కోసం అధికారులే స్వయంగా ఊరూరా వస్తారన్నారు. ఇందిరమ్మ ఇండ్ల ప్రక్రియ కాస్త ఆలస్యం అయినా నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరిగేలా ఇండ్లు ఇస్తామన్నారు. 'మాది పేదల ప్రభుత్వం. గతంలో అర్హులను పక్కన పెట్టి పింక్ కలర్ షర్ట్ వేసుకున్న వాళ్లకే డబుల్‌బెడ్ రూమ్‌ఇండ్లు ఇచ్చారు. స్కీంల బొమ్మలు

వివరాలు 2లో..

## 11 నెలల్లో రూ.లక్ష కోట్లకుపైగా అప్పు

- దీనిపై రేవంత్ సర్కారు శ్వేతపత్రం విడుదల చేయాలి
- కేసీఆర్ హయాంలో అప్పు రూ.7 లక్షల కోట్లన్నది పచ్చి అబద్ధం
- తొమ్మిదిన్నరేళ్లలో భారాస తెచ్చిన రుణాలు రూ.4.26 లక్షల కోట్లు మాత్రమే
- అప్పులపై కాదు.. మీ తప్పులపై చర్చ జరగాలి
- ఏడాది పాలనపై రాహుల్‌కు లేఖ రాస్తా
- భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపాటు

వివరాలు 2లో..

రేవంత్‌రెడ్డి సర్కారు గత 11 నెలల్లో రూ.లక్ష కోట్లకు పైగా అప్పు చేసిందని, దీనిపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ డిమాండ్ చేశారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రూ.7 లక్షల కోట్ల అప్పు చేశారన్నది పచ్చి అబద్ధమని, తాము తొమ్మిదిన్నరేళ్లలో పెట్టుబడి, సంక్షేమ కార్యక్రమాల కోసం నేరుగా చేసిన అప్పు రూ.4,26,499 కోట్లు మాత్రమే అని ఆయన స్పష్టం చేశారు. ప్రతి నెలా రూ.6,500 కోట్లు వడ్డీలు, అప్పుల కోసం కడుతున్నామంటూ ముఖ్యమంత్రి చెబుతున్నది కూడా



## ల్యాండ్, ఇసుక, లిక్కర్ మాఫియా ద్వారా వైసీపీ దోచుకుంది



- జగన్, వైసీపీ నాయకులు భూసమస్యలు పెంచారని విమర్శ
- ఎల్లుండి నుంచి సదస్సులు నిర్వహిస్తున్నట్లు వెల్లడి
- ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించాలని సూచన

వివరాలు 2లో..

## విచారణకు రావాల్సిందే

### బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే కుమారుడికి హై కోర్టు ఆదేశం



- మాజీ ఎమ్మెల్యే షకీల్ తనయుడు పోలీసుల ఎదుట విచారణకు హాజరు కావాల్సిందే: హైకోర్టు
- ప్రజాభవన్ భారీకేడ్లను ఢీకొట్టిన కేసులో సాహిల్‌పై కేసు
- ఆ తర్వాత దుబాయ్ వెళ్లిపోయిన సాహిల్
- పోలీసుల విచారణకు సహకరించాలని ఆదేశాలు

వివరాలు 2లో..

## బియ్యం దొంగలు ఎవరు?

- పేదల బియ్యం నిర్ధారణకు 'స్టెల్లా ఎల్' నౌకలో తనిఖీలు
- 5 హేచెస్‌లలో నమూనాలు సేకరించిన విచారణ బృందం
- ప్రయోగశాలకు అనుమానిత నమూనాలు.. ఒకట్రెండు రోజుల్లో స్పష్టత



కాకినాడ పోర్టు నుంచి ఆఫ్రికా దేశాలకు ఎగుమతి చేసేందుకు బియ్యంతో సిద్ధంగా ఉంచిన 'స్టెల్లా ఎల్- పనామా' నౌకలో కీలక శాఖల బృందం తనిఖీలు చేపట్టింది. బుధవారం ఉదయం కాకినాడలోని ఎస్‌పీఎఫ్, కస్టమ్స్ కార్యాలయాల నుంచి రెవెన్యూ, పౌరసరఫరాల శాఖ,

వివరాలు 2లో..

## ప్రజా సమస్యలపై వైయస్‌ఆర్‌సీపీ పోరుబాట

### ప్రత్యేక కార్యాచరణ ప్రకటించిన వైయస్‌ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి



- రైతుల సమస్యలు, కరెంటు ఛార్జీల మోత.. ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఆందోళనలు
- ఈనెల 11, 27, 2025 జనవరి 3న నిరసన కార్యక్రమాలు
- ప్రభుత్వాన్ని నిలదీయడం.. వినతి పత్రాల సమర్పణ: వైయస్ జగన్ వెల్లడి
- ఆరు నెలల్లోనే కూటమి ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత
- ఇంతటి వ్యతిరేకత ఎప్పుడూ, ఎక్కడా చూడలేదు
- సూపర్ సిక్స్, సూపర్ సెవెన్.. గాలికెగిరిపోయాయి
- ప్రశ్నించే వారిపై కేసులు పెడుతున్నారు
- పార్టీ శ్రేణులకు వైయస్ జగన్ పిలుపు

వివరాలు 2లో..

## ఇవి విజయోత్సవాలు కాదు.. వికృత ఉత్సవాలు



- పిల్లలకు పురుగులన్నం పెట్టడం కాంగ్రెస్ దృష్టిలో విజయమన్న సంజయ్
- పిల్లల చావులు ఉత్సవమని మండిపాటు
- ఏడాది అరాచక పాలనే కాంగ్రెస్ విజయమా? అని ప్రశ్న

వివరాలు 2లో..

ఏడాది పాలనలో ఏం సాధించారని కాంగ్రెస్ నేతలు విజయోత్సవాలు జరుపుకుంటున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. ఎక్స్ వేదికగా ఆయన స్పందిస్తూ...'

# బీసీ ద్రోహులను బహిష్కరించండి

**విషప్రచారాన్ని తిప్పికొడతాం**

"తెలంగాణలో ఏడాదిగా ప్రజాపాలన నడుస్తోంది. రోజూ 18 గంటలు కష్టపడుతున్నాం. కొంతమంది తమ భవిష్యత్తు చీకటిమయం అవుతుందన్న బాధతో ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ కార్యకర్తలమంతా కలిసి వారి విషప్రచారాన్ని తిప్పికొడతాం. భారాస హయాంలో జానారెడ్డి, భట్టి విక్రమార్క ప్రతిపక్ష నాయకులుగా మీలా చిల్లరగా వ్యవహరించలేదు. ప్రభుత్వానికి మంచి సూచనలు చేశారు. కానీ ఇప్పుడు మేం ఏ పని చేపట్టినా.. తండ్రి, కొడుకు, అల్లుడు.. మమ్మల్ని నడవనీయకుండా కాళ్లలో కట్టెలు పెడుతున్నారు. కాంగ్రెస్ ఏ కార్యక్రమం చేపట్టినా.. పెద్దపల్లి గడ్డ పూర్తి మద్దతు ఇచ్చింది. కరీంనగర్‌పై కాలు మోపినపుడు.. నాయకత్వం అంటే ఎలా ఉండాలి? ఎన్ని అవాంతరాలెదురైనా ఇచ్చిన మాట ఎలా నిలబెట్టుకోవాలన్న విషయంలో సోనియా గాంధీ గుర్తుకు వచ్చారు. ప్రత్యేక రాష్ట్రం ఇస్తామని ఆమె ఈ గడ్డపైనే హామీ ఇచ్చి.. నిలబెట్టుకున్నారు.

**పాల్వంచలోనే ఉద్యమానికి శ్రీకారం**

ఖమ్మంలో ఉద్యమం లేదన్నట్లుగా కొందరు ప్రచారం చేశారు. పాల్వంచలో విద్యుత్తుశాఖలో ఒక చిన్న ఉద్యోగం కోసం మొదలైన పోరాటమే తెలంగాణ ఉద్యమంగా మారి రాష్ట్ర సాధనకు దారితీసింది. ఉద్యమంలో వందల మంది యువత ఆత్మబలిదానం చేశారు. 80 వేల పుస్తకాలు చదివానని చెప్పే కేసీఆర్... ప్రత్యేక రాష్ట్రంలో రెండుసార్లు సీఎంగా కేసీఆర్ ఉన్నా.. రైతులకు గిట్టుబాటు ధర రాలేదు. రైతులు ఉరేసుకుని ఆత్మహత్యలు చేసుకుంటే, ఫాంహౌస్‌లో ఏడాదికి రూ.కోటి ఆదాయం సంపాదిస్తున్నామని చెప్పిన ఆయన తెలంగాణ రైతులకు ఆ విద్యను నేర్పించలేదు.

**తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు కడతాం**

తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు కట్టి.. గోదావరి జలాల్ని ఆదిలాబాద్‌కు తరలిస్తాం. పెండింగ్ పనులు, ప్రాజెక్టులన్నీ పూర్తిచేస్తాం. రూ.1025 కోట్లతో వివిధ పనులు పూర్తిచేశాం. ఇక్కడి ప్రజాప్రతినిధులు ప్రాజెక్టులకు నాతో సంతకాలు చేయించి పనులు ప్రారంభించేందుకు ఇక్కడికి తీసుకువచ్చారు. రామగుండం విద్యుత్తు ప్రాజెక్టు, పెద్దపల్లి సాగునీటి ప్రాజెక్టుల కోసం ధైర్యంగా కొట్లాడుతున్నారు. ఇక్కడి ఎమ్మెల్సీ భానుప్రసాద్ పార్కు, స్టేడియం కావాలని అడిగారు. ఇంకా ప్రజాప్రతినిధులు కొన్ని విజ్ఞాపనలు ఇచ్చారు. వీటన్నిటినీ ఆమోదించి, నిధులిచ్చే బాధ్యత నాది.

**గుజరాత్‌లో ఏనాడైనా ఇన్ని ఉద్యోగాలిచ్చారా?**

కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లకు సవాల్ చేస్తున్నా. నరేంద్రమోదీ 14 ఏళ్లు గుజరాత్ సీఎంగా.. 11 ఏళ్లు ప్రధానిగా ఉన్నా, గుజరాత్‌లో ఏడాదికి 55 వేల ఉద్యోగాలు ఎప్పుడైనా ఇచ్చారా? అని సవాల్ చేస్తున్నా. దీనిపై చర్చకు గుజరాత్ రమ్మంటారా లేదా ప్రధాని వస్తానంటే ప్రత్యేక విమానం ఏర్పాటు చేస్తాం. సచివాలయంలో చర్చపెట్టి.. వివరాలు అందిస్తా.

**రూ.1.02 లక్షల కోట్లు మెక్కారు**

కాళేశ్వరం కట్టి కోటి ఎకరాలకు నీళ్లిచ్చామని కేసీఆర్ అన్నారు. రూ.1.02 లక్షల కోట్లను కాంట్రాక్టర్లు మెక్కితే.. కేసీఆర్ బుక్కితే కట్టిన కాళేశ్వరం మునిగిపోయింది. ఆ లెక్కలు తీద్దామంటే.. ఆయన ఇంట్లో పడుకున్నారు. తన ఇంట్లో నుంచి ఇద్దరిని బయటకు వదిలారు. భారాస పదేళ్లలో రైతులకు బోనస్, ధాన్యానికి గిట్టుబాటు ధర ఇవ్వలేదు. మేం ఈ రెండింటిపైనా భరోసా ఇవ్వడంతో రైతులు.. కాళేశ్వరం నుంచి చుక్క నీళ్లు లేకపోయినా రికార్డుస్థాయిలో 1.53 కోట్ల టన్నుల ధాన్యం పండించారు. ఇప్పుడు రైతులకు మద్దతుధరతోపాటు బోనస్ పడుతోంది.

యూనివర్సిటీలను పదేళ్లుగా నీరుగార్చారు. మేం వచ్చాక వీసీలను నియమించాం. పేద పిల్లలు చదువుకునేందుకు 11 వేల టీచర్ల ఉద్యోగాలు భర్తీ చేశాం. 35 వేల మంది టీచర్లను బదిలీ చేసి.. 21 వేల మందికి పదోన్నతులిచ్చాం. ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ఒక పద్ధతిలో పరిష్కరిస్తున్నాం. పదేళ్లుగా డైట్ ఛార్జీలను పెంచకపోతే.. మేం వచ్చాక డైట్ ఛార్జీలు 40 శాతం పెంచాం.

**ఎయిర్‌పోర్టులపై భారాస దృష్టి పెట్టలేదు**

కేసీఆర్ అప్పట్లో చేసిన సమగ్ర కుటుంబ సర్వేలో రాజకీయాలకు అతీతంగా మేం పాల్గొన్నాం. కానీ ఇప్పుడు బీసీల రిజర్వేషన్ పెంచేందుకు చేపట్టిన సర్వేలో కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ఎందుకు పాల్గొనలేదో బీసీ సంఘాలు ఆలోచన చేయాలి. మీరు పదేళ్లు అధికారంలో ఉండి.. వరంగల్, కొత్తగూడెం, రామగుండం, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టులను ఎందుకు తెరిపించలేదు? పెద్దపల్లి, ములుగులో బస్‌డిపోలు ఎందుకు మంజూరు చేయలేదు? ఇప్పుడు మేం జిల్లాల్లో ఎయిర్‌పోర్టులు తెరిపించే ప్రయత్నాలు చేస్తున్నాం" అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

**పదేళ్లలో ఆ ఉద్యోగాలెందుకు ఇవ్వలేదు?**

మా ప్రభుత్వం 55 వేల మందికి ఉద్యోగాలిస్తే.. నోటిఫికేషన్లు తామే ఇచ్చామని భారాస నాయకులు అంటున్నారు. మరి వాళ్లు ఆ ఉద్యోగాలను పదేళ్ల వరకు ఎందుకు ఇవ్వలేదు? యువత ఆలోచించాలి. తెలంగాణ సాధించుకున్నది ఒక కుటుంబం కోసం కాదు. కానీ ఆ కుటుంబ సభ్యులు పొద్దున్న లేస్తే ప్రభుత్వంపై శాపనార్థాలు పెడుతున్నారు"

## ప్రజా సమస్యలపై వైయస్ఆర్‌సీపీ పోరుబాట

**కూటమి ప్రభుత్వంపై ఆరు నెలల్లోనే..:**

చంద్రబాబునాయుడు ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు అయింది. కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో ఎప్పుడూ చూడని విధంగా విపరీతమైన వ్యతిరేకత కనిపిస్తోంది. 6 నెలల వ్యవధిలోనే ఇంతటి వ్యతిరేకత ఎప్పుడూ, ఎక్కడా చూడలేదు. ఎన్నికలప్పుడు చెప్పిన సూపర్‌సిక్స్, సూపర్‌సెవెన్ వాగ్దానాలు గాలికెగిరిపోయాయి. వాటిని పక్కన పెట్టి మిగిలినవి చూస్తే.. చెప్పిన అబద్ధాలు, చేసిన మోసాలు ప్రజల్లో కోపం కింద మారి ఎక్కడికక్కడ వారు ప్రశ్నించే పరిస్థితి వచ్చింది. మరోవైపు రాష్ట్రంలో వ్యవస్థలన్నీ నీరు గారిపోయాయి. నానాటికీ అవి దిగజారి పోతున్నాయి.

**ఫీజు రీయింబర్స్‌మెంట్ లేదు:**

ఒకవైపు ఫీజు రీయింబర్స్‌మెంట్ చూస్తే మన ప్రభుత్వ హయాంలో ప్రతి క్వార్టర్ అయిపోయిన వెంటనే అంటే.. జనవరి, ఫిబ్రవరి%-%మార్చి క్వార్టర్ ముగిసిన వెంటనే ఏప్రిల్‌లో వెరిఫికేషన్ చేసి మే నెలలో విడుదల చేసే వాళ్లం. అలాంటిది చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత జూన్‌లో ఇవ్వాల్సిన ఆ ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వలేదు సరి కదా.. ఏకంగా మూడు త్రైమాసికాల ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్‌లో పెట్టారు. ఈ డిసెంబరు గడిస్తే నాలుగు క్వార్టర్లు పిల్లలకు ఇవ్వాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వని పరిస్థితి. జనవరి వస్తే ఏకంగా రూ.2800 కోట్లు, విద్యాదీవెన బకాయిలు కాగా.. వసతిదీవెనకూ రూ.1100 కోట్లు పెండింగ్ కలిపి, మొత్తం రూ.3,900 కోట్లు పెండింగ్ పెట్టారు. మరోవైపు పిల్లలు కాలేజీలకు వెళ్తుంటే, ఫీజులు కడితే తప్ప కాలేజీలకు రావొద్దని చెబు తుఅన్నరు. దీంతో పిల్లలు చదువులు మానేసి పనులకు వెళ్తున్నారు.

**ఆరోగ్యశ్రీకి అనారోగ్యం:**

ఆరోగ్య శ్రీ బకాయిలు కూడా అలాగే ఉన్నాయి. మార్చి నుంచి ఇంత వరకు నెట్‌వర్క్ ఆస్పత్రులకు సంబంధించిన బకాయిలు ఇవ్వలేదు. మార్చి నుంచి నవంబరు వరకు దాదాపు 9 నెలలకు సుమారు రూ.2,400 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి. నెట్‌వర్క్ ఆసుపత్రులు గొడవ చేస్తే ఏదో రూ.200 కోట్లు ఇచ్చారు. పేషెంట్లు ఆస్పత్రులకు వెళ్తే ఉచితంగా వైద్యం అందే పరిస్థితి లేదు. ఆరోగ్యశ్రీ పూర్తిగా నీరుగారిపోతుంది. ఇంకా 108, 104 ఉద్యోగులకు సంబంధించి నాలుగు నెలలకు పెండింగ్. వాళ్లు సర్వీసు అందించే పరిస్థితి లేదు.

**ధాన్యం సేకరణ. ఎమ్మెస్పీ లేదు:**

ఎక్కడా ఏ జిల్లాలో కూడా రైతులకు ధాన్యం సేకరణలో కనీస మద్దతు ధరలు లభించడం లేదు. వైయస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో ఈ%-%క్రాప్ చేసి, ఆర్బీకేల ఆధ్వర్యంలో కొనుగోలు చేసే వాళ్లం. ప్రతి రైతుకూ కనీస మద్దతు ధర వచ్చేది. ఇదొక్కటే కాకుండా జీఎల్‌టీ (గన్నీ బ్యాగ్స్, లేబర్, ట్రాన్స్‌పోర్ట్) ఛార్జీలు కూడా చెల్లించే వాళ్లం. జీఎల్‌టీ కింద ప్రతి రైతుకు, ప్రతి ఎకరాకు అదనంగా రూ.10 వేలు వచ్చే పరిస్థితి ఉండేది.

## తెలుగు రాష్ట్రాలను వణికించిన భూకంపం

హైదరాబాద్: రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భూ ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. ఇవాళ తెల్లవారుజామున 7.27 గంటలకు కొన్ని సెకన్ల పాటు భూమి కంపించింది. దీంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఇళ్లు, అపార్ట్‌మెంట్ల నుంచి బయటకు పరుగులు తీశారు. ములుకు జిల్లా మేడారం కేంద్రంగా ఈ భూకంపం కేంద్రీకృతమైంది. దీని తీవ్రత రిక్టర్ స్కేలుపై 5.3గా నమోదైంది. ఉదయం 7.27 గంటల సమయంలో కొన్ని సెకన్ల పాటు భూమి కంపించింది. హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, బోరబండ, రాజేంద్రనగర్, వనస్థలిపురం, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్ పరిసర ప్రాంతాల్లో, రంగారెడ్డి జిల్లాలో భూమి కంపించింది. దీంతో పాటు గోదావరి పరీవాహక ప్రాంతంలో ప్రకంపనలు వచ్చాయని తెలుస్తోంది. ఉమ్మడి ఖమ్మం, వరంగల్, కరీంనగర్, జనగామ జిల్లాల పరిధిలో ప్రకంపనలు వచ్చాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ములుగు, హనుమకొండ, భూపాలపల్లితో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని కొత్తగూడెం, మణుగూరు, భద్రాచలం, చర్ల, చింతకాని, నాగులవంచ, ఇల్లెందు, గోదావరి పరివాహక ప్రాంతాల్లో ప్రకంపనలు వచ్చాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సుమారు 3 సెకన్ల పాటు ప్రకంపనలు వచ్చినట్లు స్థానికులు తెలిపారు. అటూ మహారాష్ట్రలోని గడ్చిరోలిలో కూడా భూమి కంపించింది. దాదాపు భూమి లోపల 40 కిలోమీటర్ల లోతు నుంచి రేడియేషన్ వచ్చినట్టు శాస్త్రవేత్తలు గుర్తించారు.

**ఇప్పటి వరకు 13 సార్లు**

హైదరాబాద్ నగరం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు దాదాపు 13 సార్లు భూ కంపాలు వచ్చినట్టు అధ్యయనాలు చెబుతున్నాయి. 1843, 1876, 1982, 1993లలో సంభవించిన భూప్రకంపనలను అంచనా వేయగా.. తక్కువ తీవ్రతతో ఏర్పడినట్లుగా నిర్ధారించారు. ఏప్రిల్ 2020లో రామగుండం ప్రాంతంలో 4.8 రిక్టర్ స్కేల్ నమోదైందని ఎన్జీఆర్ఐ గణాంకాలు చెబుతున్నాయి. 2022లో గచ్చిబౌలి ప్రాంతంలో సంభవించిన భూకంప తీవ్రత 3.8గా నమోదైంది. రిక్టర్ స్కేల్ పై సూక్ష్మస్థాయి భూప్రకంపనాలతో వచ్చే నష్టం కూడా ఉండదని, మౌలిక నిర్మాణాలపై ఏమాత్రం ప్రభావం చూపదని పేర్కొన్నారు.

**50 ఏండ్ల క్రితం 5.7**

1969లో ఏప్రిల్ 13న భద్రాచలం పరిసరాల్లో ఇంత కన్నా ఎక్కువ తీవ్రతతో భద్రాచలం కేంద్రంగా భూకంపం సంభవించింది. సుమారు 50 ఏళ్ల తర్వాత నేడు ఆ తీవ్రతతో ప్రకంపనలు వచ్చాయని భూగర్భ శాస్త్రవేత్తలు చెప్పారు. అప్పుడు రిక్టర్ స్కేలుపై 5.7 తీవ్రత నమోదైందని అంటున్నారు. గోదావరి పరివాహక ప్రాంతాల్లో అప్పుడప్పుడు భూమి కంపించే అవకాశం ఉందని నిపుణులు చెప్తున్నారు.

**భయపడొద్దు**

భూమి పగుళ్లలో ఒత్తిడితో స్థానచలనం జరిగి ప్రకంపనలు వస్తుంటాయని ఎన్జీఆర్ఐ శాస్త్రవేత్తలు తెలిపారు. హైదరాబాద్, భద్రాచలం, ఏటూరు నాగారం, ములుగు తదితర ప్రాంతాలు జోన్-3లో ఉన్నాయన్నారు. జోన్-5లో ఉన్న ఉత్తర భారతంలోని ప్రాంతాలతో పోలిస్తే మన దగ్గర తీవ్రత తక్కువగా ఉంటుందని చెప్పారు. ప్రజలు భయాందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

**ఏపీలోనూ ప్రకంపనలు**

ఆంధ్రప్రదేశ్ లోని విజయవాడ, విశాఖపట్నం, జగ్గయ్యపేట, నందిగామ, ఏలూరు జిల్లాలోని కొయ్యలగూడెం, వేలేరుపాడు, కుక్కునూరు, బుట్టయగూడెం, టి.నరసాపురం మండలం బొర్రాంపాలెం, జంగారెడ్డిగూడెం సహా పలు ప్రాంతాల్లో ఉదయం 7.27 గంటలకు ఐదు సెకన్ల పాటు భూమి కంపించింది. జంగారెడ్డిగూడెంలోని కొత్త బస్టాండ్ రాజుల కాలనీ తదితర ప్రాంతాల్లో భూమి స్వల్పంగా కంపించింది. ఒక్కసారిగా భూమి కంపించటంతో ఏం జరిగిందో తెలియక ఇళ్లలో నుంచి బయటకు వెళ్లామని స్థానికులు తెలిపారు.

## 11 నెలల్లో రూ.లక్ష కోట్లకుపైగా అప్పు

- మొదటి పేజి తరువాయి

శుద్ధ తప్పు అని, బడ్జెట్ పత్రాల ప్రకారం నెలకి రూ.2900 కోట్ల చొప్పున మాత్రమే చెల్లిస్తున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. మిగిలిన రూ.3,600 కోట్లు ఎక్కడికి పోతున్నాయో సీఎం సమాధానమివ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్సీలు దేశపతి శ్రీనివాస్, తక్కళ్లపల్లి రవీందర్‌రావు తదితరులతో కలిసి కేటీఆర్ బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 'భారాస హయాంలో అప్పులు తెచ్చి ఆస్తులు నిర్మించాం. కానీ రూ.లక్ష కోట్ల అప్పు తెచ్చిన రేవంత్ సర్కారు ఒక్క ఇటుకైనా పేర్చలేదు. భారాస ప్రభుత్వ సమయంలో చేసిన అప్పులపై కాదు.. కాంగ్రెస్ ప్రభుత్వ ఏడాది పాలనలో జరిగిన తప్పులపై చర్చ జరగాలి. రేవంత్ సర్కారు అసమర్థ పాలనపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి లేఖ రాస్తా.

**శ్వేతపత్రంలో ఒకలా.. ఇప్పుడు మరోలా..**

గత ఏడాది డిసెంబరు 23న మీరు (కాంగ్రెస్ సర్కారు) విడుదల చేసిన శ్వేతపత్రంలో నాలుగు రకాల అప్పులు చూపించారు. అందులో రెండు రకాల అప్పులు ప్రభుత్వం చెల్లించాల్సిన అవసరం లేదు. ప్రభుత్వ హామీ లేనివి, ప్రభుత్వం చెల్లించాల్సిన అవసరం లేనివి రూ.59,414 కోట్లని.. ప్రభుత్వం హామీ ఇచ్చినా, చెల్లించాల్సిన అవసరం లేనివి రూ. 95,462 కోట్లు అని శ్వేతపత్రంలో పేర్కొన్నారు. ఇప్పుడు ఈ వాస్తవాలను కప్పిపుచ్చి అప్పులపై గోబెల్స్ ప్రచారం చేస్తున్నారు. మా హయాంలో ప్రభుత్వం రూ.100 ఖర్చు పెడితే రూ.74 కేవలం అభివృద్ధి పనులకే వెచ్చిస్తోందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సోషియో ఎకనమిక్ సర్వే తదితర నివేదికలు వెల్లడించాయి. ఆర్థిక పరిపుష్టి కలిగిన రాష్ట్రంగా తెలంగాణను కేసీఆర్ తీర్చిదిద్దారు. ఆదాయమంతా అప్పులకే పోతోందని రాష్ట్ర ప్రభుత్వం అనేక అబద్ధాలు చెబుతోంది. నిజానికి 100 రూపాయల్లో అప్పులకు కట్టే వడ్డీ రూ.47 మాత్రమే. రేవంత్‌రెడ్డికి పరిపాలన చేతకాకపోవడం వల్ల రాష్ట్రం అప్పులపాలైంది.

## బియ్యం దొంగలు ఎవరు?

- మొదటి పేజి తరువాయి

పౌరసరఫరాల సంస్థ, పోలీసు, పోర్టు, కస్టమ్స్‌కు చెందిన 10 మంది అధికారుల బృందం సముద్రంలోకి వెళ్లింది. పడవలో బయల్దేరి, 9 నాటికల్ మైళ్ల దూరాన ఉన్న నౌక వద్దకు ఉదయం 10.25 గంటలకు చేరుకున్న ఈ బృందం రాత్రి 11 గంటల వరకు తనిఖీలు నిర్వహించింది. నౌకలోని ఐదు హేచెస్ (గదుల)లోకి వెళ్లి అనుమానాస్పద బియ్యం నిల్వలను పరిశీలించారు. మొత్తం 36 నమూనాలు సేకరించి భద్రపరిచారు. ఆ బియ్యం ఏ మిల్లు నుంచి వచ్చాయి? యజమాని ఎవరు, ఎగుమతిదారులెవరు? ఎక్కడికి, ఎవరికి పంపుతున్నారనే విషయాలు సేకరించారు. సేకరించిన నమూనాలను కాకినాడలోని పౌరసరఫరాల సంస్థ జిల్లా ప్రయోగశాలలో పరీక్షిస్తారు. ఫలితాలు ఒకట్రెండు రోజుల్లో రానున్నాయి. అవి పేదల బియ్యమా కాదా అనేది తేలగానే తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకుంటారు. పిఠాపురం తహసీల్దార్ పీవీవీ గోపాలకృష్ణ నేతృత్వంలోని విచారణ బృందంలో ఆర్ఐ వెంకటేశ్వరరావు, పౌరసరఫరాల శాఖ డీటీ ఎం.విజయ్‌కుమార్, సాంకేతిక సహాయకులు టి.సత్యరాజ్, పి.నాగప్రసాద్, ఎస్సైలు రవీంద్రనాథ్, షేక్ జానీ బాషా, పోర్టు కన్జర్వేటర్ ఆర్.వెంకటేశ్వరరావు, కస్టమ్స్ సూపరింటెండెంట్ పి.శ్రీధర్, సిబ్బంది పాల్గొన్నారు.

**అంతా పైపైనేనా..**

స్టెల్లా నౌకలో పేదల బియ్యం 640 టన్నులు ఉన్నట్లు కాకినాడ కలెక్టర్ షాన్‌మోహన్ గత నెల 27న ప్రకటించారు. రెండు రోజుల తర్వాత ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కాకినాడ పోర్టులను తనిఖీ చేసి, ఆ నౌకను సీజ్ చేయాలని ఆదేశించారు.

**నౌకలో లోడ్ చేసిన బస్తాల్లో సేకరించిన బియ్యం**

నౌక ఒకటో హేచ్‌లో 10 వేల టన్నుల బియ్యం ఉన్నాయి. కొన్ని బస్తాలపై అనుమానం వచ్చి నమూనాలు సేకరించారు. అవి యానాం ప్రాంతానికి చెందిన శ్రీ సుముఖ వీరేశ్వర రైస్ మిల్లు నుంచి వచ్చాయని.. విశాఖ, కాకినాడలో కార్యాలయాలున్న శ్రీ షిప్పింగ్ అండ్ లాజిస్టిక్ ఎగుమతి చేస్తున్నట్లు గుర్తించారు. ఇదే తరహాలో మొత్తం 5 హేచెస్‌లోనూ సేకరించారు. యూనివర్సల్, వాసన్, వైట్ లిల్లీ తదితర బ్రాండ్లతో 25 కేజీలు, 50 కేజీల బస్తాలు ఉన్నాయి. నౌకలో 12 కంపెనీల బియ్యం బస్తాలను తనిఖీ చేశారు. ఒక్కో కంపెనీవి మూడు చొప్పున మొత్తం 36 నమూనాలు సేకరించారు. ఒక్కో హేచ్‌లో బియ్యం బస్తాలు 60 నుంచి 80 అడుగుల మేర పేర్చారు. బస్తాలు ఎత్తి, పక్కకు వేయడానికి సిబ్బంది లేరు.. వస్తున్నారంటూ ఏజెంట్లు కాలయాపన చేశారు. చేసేది లేక విచారణ బృందంలోని అధికారులే నాలుగైదు వరుసల బస్తాలు కొన్నిచోట్ల పక్కకు జరిపి నమూనాలు తీసుకున్నారు. సాయంత్రానికి 10 మంది కూలీలను రప్పించి, బస్తాలు పక్కకు జరిపించి, తనిఖీలు చేశారు. మూడో హేచ్‌లో అధిక నిల్వలున్నా.. నిశిత పరిశీలన సాధ్యపడలేదు. అడుగున ఉన్న బియ్యం నిల్వల సంగతేంటని, సమర్థంగా నమూనాల సేకరణ సాధ్యం కాలేదన్న అభిప్రాయం వినిపిస్తోంది. ముందస్తు వ్యూహం లేకుండా తనిఖీకి వెళ్లడం సమస్యగా మారిందన్న వ్యాఖ్యలూ వినిపిస్తున్నాయి.

## ఇందిరమ్మ ఇండ్లకు ప్రత్యేక యాప్.. డిసెంబర్ 6 నుంచి లబ్ధిదారుల ఎంపిక

- మొదటి పేజి తరువాయి

చూపించి ప్రజలను మోసం చేశారు. ఇచ్చింది మాత్రం ఏమీలేదు. గత ప్రభుత్వం ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చింది. అధికార దాహంతో మా ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారు. మూసీ డీపీఆర్ ప్రభుత్వం తయారు చేయలేదు. దానిపై దోచుకుంటున్నారని అనడం సిగ్గు చేటు. ఏడాదిలో 50వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చాం. గతంలో ఏ పరీక్ష నిర్వహించిన జీరాక్స్ సెంటర్లలో పేపర్లు దొరికేవి. ఇందిరమ్మ రాజ్యంలో అనవసరంగా కేసులు పెట్టి వ్యక్తిగతంగా ఇబ్బంది పెట్టం. ఏదైనా చట్టపరంగా ముందుకు పోతాం. జైల్లో పెడితే పొలిటికల్ మైలేజ్ వస్తుంది అని కొందరు అనుకుంటున్నారు. గతంలో జరిగిన అక్రమాలపై విచారణలు జరుగుతున్నాయి. గ్రేటర్ పరిధిలో ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడానికి ప్రభుత్వం దగ్గర ప్రణాళిక సిద్ధంగా ఉంది.' అని పొంగులేటి అన్నారు.

## విచారణకు రావాల్సిందే

బీఆర్ఎస్ నేత, బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ కుమారుడు రాహిల్‌కు తెలం గాణ హై కోర్టులో చుక్కెద ఎ్రైంది. హిట్ అండ్ రన్ కేసులో నిందితుడిగా ఉన్న రాహిల్ పోలీసుల విచారణ కు హాజరు కావాల్సిందేనని హై కోర్టు ఆదేశించింది. ఈ నెల (డిసెంబర్) 16న పంజాగుట్ట పోలీసుల ముందు విచారణకు హాజరు కావాలని ఆదేశాలు జారీ చేసింది. కాగా, హైదరాబాద్‌లోని ప్రజాభవన్ ఎదుట బారికేడ్లను ఢీకొట్టిన ఘటనలో మాజీ ఎమ్మెల్యే షకీల్ కుమారుడు రాహిల్‌పై పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే.ప్రమాదంలో కారు డ్రైవర్‌ను మార్చి రాహిల్ పరారైనట్లు పోలీసులు ఆరోపించారు. హిట్ అండ్ రన్ కేసు నమోదు కావడంతో రాహిల్ విదేశాలకు పారిపోయాడు. ప్రస్తుతం దుబాయ్‌లో ఉన్న రాహిల్.. ఈ కేసులో తనపై కఠిన చర్యలు తీసుకోకుండా ముందస్తు బెయిల్ ఇవ్వాలని హై కోర్టును ఆశ్రయించాడు. ఈ పిటిషన్‌పై బుధవారం (డిసెంబర్ 4) విచారణ చేపట్టిన హైకోర్టు.. పోలీసు విచారణకు సహకరించాలని రాహిల్‌ను ఆదేశించింది. ప్రస్తుతం పరారీలో ఉన్న రాహిల్ కోర్టు ఆదేశాల మేరకు పోలీసుల ఎదుట విచారణకు హాజరు అవుతాడా లేదా అన్నది చూడాలి.

## ఇవి విజయోత్సవాలు కాదు.. వికృత ఉత్సవాలు

- మొదటి పేజి తరువాయి

కాంగ్రెస్ పార్టీ దృష్టిలో.. పిల్లలకు పురుగులన్నం పెట్టడం విజయం. వారి చావులు ఉత్సవం. యువతకు ఉద్యోగాలివ్వ కపోవడం విజయం. వారికి సంకెళ్లేయడం ఉత్సవం. రైతులను మోసం చేయడం విజయం. వారికి ఉరితాళ్లేయడం ఉత్సవం. ఆడబిడ్డలకు ఆగం చేయడం విజయం. వారి కన్నీళ్లు ఉత్సవం. ఇళ్లు ఇస్తామని మోసం చేయడం విజయం. ఉన్న ఇళ్లు కూల్చడం ఉత్సవం. రుణమాఫీ చేస్తామని మాట తప్పడం విజయం. అప్పులకు నోటీసులివ్వడం ఉత్సవం. ఏడాది అరాచక పాలనే కాంగ్రెస్ విజయమా? ప్రజల చావులు, గోసలే ఉత్సవమా? ఇవి విజయోత్సవాలు కాదు వికృత ఉత్సవాలు' అంటూ ట్వీట్ చేశారు.

## అదానీ ఇచ్చిన రూ.1,750 కోట్ల ముడుపులపై జగన్ తెలివిగా మాట్లాడుతున్నారు!

అదానీ నుంచి ముడుపులు అందుకున్నట్లు తన పేరు ఎక్కడైనా ఉందా? అని జగన్ తెలివిగా మాట్లాడుతున్నారని, కానీ 2021లో నాటి సీఎం అంటే జగన్ కాక మరెవరు? అని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రశ్నించారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ... అదానీతో జరిగిన విద్యుత్ ఒప్పందాల్లో వైఎస్ జగన్ రూ.1,750 కోట్ల మేర ముడుపులు అందుకున్నట్లు అమెరికా దర్యాప్తు సంస్థ చెబుతోందన్నారు.ప్రతిపక్షంలో ఉన్నప్పుడు టీడీపీ కూడా అదానీ డీల్ పెద్ద కుంభకోణమని ఆందోళన చేసిందని, పెద్ద ఎత్తున ముడుపులు అందాయని పయ్యావుల కేశవ్ కూడా ఆరోపణలు చేశారని గుర్తు చేశారు. కోర్టుకు కూడా వెళ్లారని తెలిపారు. కానీ ఇప్పుడు టీడీపీ అధికారంలోకి వచ్చాక ఈ అంశంపై చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. అదానీ ఇచ్చిన ముడుపులపై టీడీపీ ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉందో చెప్పాలని నిలదీశారు.

**చంద్రబాబుకు ఏమైనా డబ్బులు అందాయా?**

అదానీకి ఏపీ సీఎం చంద్రబాబు భయపడుతున్నారా? ఒప్పందం రద్దులో ఎందుకు మీనమేషాలు లెక్కిస్తున్నారు? లాంగ్ టర్మ్ డీల్ చేయకూడదని తెలిసినా జగన్ ఎందుకు అమలు చేశారు? జగన్-అదానీ మధ్య ఒప్పందం ఎందుకు రద్దు చేయరు? చంద్రబాబుకు కూడా ఏమైనా డబ్బులు అందాయా? చంద్రబాబు ఒప్పందాలను జగన్ చాలా తేలిగ్గా రద్దు చేశారు. జగన్ ఒప్పందాలను చంద్రబాబు ఎందుకు రద్దు చేయడం లేదు? ఈ నెల నుంచే విద్యుత్ భారాలు ప్రజలపై మోపారు.

అక్రమాలన్నీ స్పష్టంగా తెలిసినా చంద్రబాబు స్పందించరా? అని ప్రశ్నల వర్షం కురిపించారు.

ఈ ఒప్పందాలు రద్దు చేయాలని చంద్రబాబుని డిమాండ్ చేస్తున్నామన్నారు. కేంద్రం జోక్యం చేసుకుని అదానీ, జగన్ మధ్య ఒప్పందాలు రద్దు చేయాలని కోరారు. ఈ మేరకు కేంద్ర ఈఆర్సీకి (సెంట్రల్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిటీ) లేఖ రాస్తున్నట్లు తెలిపారు. ఈ ఒప్పందాలపై పునఃపరిశీలన చేయాలని ఆ లేఖలో కోరుతున్నామన్నారు.

## ల్యాండ్, ఇసుక, లిక్కర్ మాఫియా ద్వారా వైసీపీ దోచుకుంది

ల్యాండ్, ఇసుక, లిక్కర్ మా ఫియా ద్వారా గత వైసీపీ ప్రభుత్వం ప్రజలను దోచు కుందని మంత్రి అనగాని సత్యప్రసాద్ మండిపడ్డారు. గత ప్రభుత్వం హయాంలో జగన్, వైసీపీ నాయకులు భూసమస్యలు పెంచారని ఆరోపించారు. మంగళగిరిలోని సీసీఎల్ఏ కార్యాలయంలో మంత్రి జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించే ఉద్దేశంతో ఎల్లుండి నుంచి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

అన్ని రకాల భూసమస్యలపై ఈ రెవెన్యూ సదస్సులో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించాలని కలెక్టర్లకు సూచించారు. భూదురాక్రమణలు, 22ఏ భూముల ఉల్లంఘనపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేసి సమస్యలు లేని పాలన అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించారన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి ప్రతి నెలా రివ్యూ చేసి సమస్యలు పరిష్కరిస్తున్నారని తెలిపారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో వరదలు వచ్చాయని, దీంతో ఇప్పటికే నిర్వహించాల్సిన సదస్సులు వాయిదా పడ్డాయన్నారు. ఈ నెల 6 నుంచి వచ్చే నెల 8 వరకు 17,564 గ్రామాల్లో సదస్సులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సదస్సులో కొత్త రేషన్ కార్డులపై చర్చిస్తామన్నారు.

## అమ్మో భూకంపం ఇవి ప్రకృతి హెచ్చరికలే నా.?



**ములుగు జిల్లా సి కె న్యూస్ ప్రతినిధి భార్గవ్**–తెలంగాణ రాష్ట్ర పలు జిల్లాలలో భూకంపం నమూనాలతో భూమి బుధవారం ఉదయం 7:01 నుంచి కొద్ది సెకండ్ల పాటు భూమి దద్దరిల్లింది, ఎన్నోసార్లు రెండు తెలుగు రాష్ట్రాలలో ఇలాంటి సంకేతాలు పలుమార్లు అక్కడక్కడ సంభవించినప్పటికీ బొగ్గు గనుల ప్రభావం వల్లే ఇలా అయి ఉండవచ్చని అధికారులు. ప్రజలను మభ్యపెడుతూ ఇలాంటి సంకేతాలకు ప్రజలు భయపడాల్సిన పనిలేదు అని ఇటువంటి ప్రమాదాలు సంభవించకుండా ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకుంటుందని. పత్రికా ముఖంగా పలు మార్లు వెల్లడించడం జరిగింది. కానీ ప్రస్తుతం ప్రకృతి వైపరీత్యాలను చూస్తుంటే' ప్రకృతి హెచ్చరిస్తున్నట్టుగానే అనిపిస్తుంది అనే భవనతో ప్రజలు ఆయా ప్రాంతాలలో భయభ్రాంతికి గురవుతున్నారు. దీనికి నిలువెత్తు నిదర్శనమే' ఎన్నడూ లేని విధంగా ఇటీవల మేడారం దండకారణ్యంలో జరిగినటువంటి ప్రకృతి విధ్వంసమే నిలువెత్తు నిదర్శనం.. ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే ఇలా జరిగిందా లేక ఈ సంఘటన ఇరు తెలుగు రాష్ట్రాలలో చోటు చేసుకుందా అనే విషయం తెలియాల్సి ఉంది..

## ధనకొండ వారి ఓణీల అలంకరణ, పంచకట్టు వేడుకకు హాజరైన ఎమ్మెల్యే తెల్లం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 04,** భద్రాచలం పట్టణ పరిధిలోని వాస్తవ్యులు, ఆత్మీయులు ధనకొండ రాఘవయ్య మరియు వెంకట దుర్గాలక్ష్మి" మనవడు- మనవరాలు చిరంజీవులు మోక్ష శ్రీ, రేవంత్ కుమార్ ల "ఓణీల అలంకరణ మరియు పంచకట్టు వేడుక" స్థానిక రామాలయం వీధి లోని పద్మశాలి సత్రం నందు జరుగుతున్న సందర్భంగా వేడుకలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించి, కుటుంబ సభ్యులకు ఆత్మీయ శుభాకాంక్షలు అందజేసిన భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకటరావు"

ఈ వేడుకలో భద్రాచలం మండల నాయకులు అరికల తిరుపతిరావు, భీమవరం వెంకటరెడ్డి, దొడ్డిపట్ల కోటేశ్వరరావు, సీసీ కళ్యాణ్, పిచ్చుకలపాడు సర్పంచ్ రాంబాబు, యం.డి నవాబ్ మరియు యం.డి జిందా, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అటవీశాఖ అధికారి నూతన భవన సముదాయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే తెల్లం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 04,** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,అటవీశాఖ శాఖ వారి సహకారం తో నూతనంగా నిర్మించిన అటవీశాఖ దుమ్ముగూడెం విభాగ అధికారి నిలయం ( ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ క్వార్టర్)ను సంబధిత ఫారెస్ట్ జిల్లా అధికారులు మరియు స్థానిక మండల నాయకుల సమన్వయంతో రిబ్బన్ కట్ చేసి ప్రారంభానికి కారంచుట్టిన ప్రియతమ నాయకులు. తెల్లం వెంకటరావు. ఈ ప్రారంభ కార్యక్రమంలో జిల్లా మరియు స్థానిక అటవీశాఖ అధికారులు మాజీ జడ్పీటీసీ తెల్లం సీతమ్మ మండల కాంగ్రెస్ నాయకులు లంక అబ్బులు,మట్ట శివాజీ కుంజ శీను,సత్యాలు ,బజ్జీల శీను తదితరులు పాల్గొన్నారు

# పేదరాలిని ఆదుకున్న మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి

- వైద్యానికి రూ. 5 వేలు అందించి భరోసా కల్పించిన వాసుపల్లి దాతృత్వం



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి (రవికుమార్ ) డిసెంబర్ 04 :** సాయం కోసం వస్తే.రూ.5 వేలు తక్షణ ఆర్థిక సాయం చేసి ఉచితంగా వైద్యం అందించాడనికి మాజీ ఎమ్మెల్యే, దక్షణ వైసిపి సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ మరొకసారి ముందుకువచ్చారు. ఆశీలమెట్ట కార్యాలయంలో బుధవారం 27 వార్డులో దొండపర్తి రాములవారి వీధి మాల కులానికి చెందిన గాలి మణి (63) సాయం కోసం వాసుపల్లి ని కలిశారు. వివరాలు అడిగి తెలుసుకొన్నారు. ఇంటిపని వారి వృత్తి చేసుకుని అనారోగ్యంతో ఉన్న తమ్ముడితో కలిసి అద్దె కూడా చెల్లించుకోలేని స్థితిలో ఉన్నామని ఆమె మొరపెట్టుకుంది. తమ్ముడు కట్నాల గోవిందు పక్షవాతంతో పడిఉన్నాడని, వైద్యం చేసుకునే స్తోమత లేదని ఆవేదన వ్యక్తపరిచింది. స్పందించిన వాసుపల్లి గణేష్ కుమార్ తక్షణమే సొంత నిధులు రూ. 5 వేలు అందజేసి వైద్యానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ దక్షిణ నియోజకవర్గంలో అసలు ఎమ్మెల్యే ఉన్నారా ? అనే సందేహం కలుగుతుందన్నారు. దక్షిణ సమస్యల పట్ల గాని, పేదలను ఆదుకోవడంలో కానీ ఇక్కడి ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ ప్రజలకు కనిపించడం లేదనీ వారు ఆందోళన చెందుతున్నారన్నారు. గతంలో వైసీపీ ప్రభుత్వంలో పేదలకు సంక్షేమ పథకాలు చేదోడుగా నిలిచాయన్నారు. అలాగే ప్రజా దర్బార్ ద్వారా ప్రభుత్వ పథకాలు అందజేయడంతో పాటు, సొంత నిధులతో ప్రజల వద్దకు వెళ్లి సేవలు చేసామన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా పునరాలోచించి పేద ప్రజలకు అందాల్సిన సంక్షేమ పథకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దక్షిణ ప్రజలకు తాను ఇప్పుడు అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ తెలిపారు. వాసుపల్లి అందిస్తున్న సహకారం పట్ల బాధితురాలు గాలిమణి(63) చేతులెత్తి మొక్కుతూ కృతజ్ఞతలు తెలిపారు. దక్షిణ నియోజకవర్గంలో అర్హులైన పేదలకు సాయం అంటే ముందుండే వాసుపల్లి చేస్తున్న నిర్విరామ సేవల పట్ల పలువురు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి శ్రేణులు మాజీ కార్పొరేటర్ అమ్మాజీ, కళింగ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ భరత్, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ముజీబ్ ఖాన్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## మాలలు ధరించిన భక్తులందరికీ అల్పాహారం పంపిణీ ప్రారంభించిన మట్టపల్లి హనుమంతరావు



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి (రవికుమార్ ) డిసెంబర్ 04 :** వివిధ మాలలు ధరించిన స్వాములందరికి వివేకానంద సంస్థ వారు, చల్మాజి ఇన్ఫ్రా ప్రాజెక్ట్ లిమిటెడ్ అధినేత మట్టపల్లి. హనుమంతరావు సహకారంతో అల్పాహారం పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం వివేకానంద సంస్థ వారు, వివిధ మాలలు ధరించిన స్వామి భక్తులందరికీ అల్పాహారం, బిక్ష అందిస్తున్నారు. ఈ మహా నారాయణ సేవలో పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నానని ఆయన తెలియజేశారు. అనంతరం పర్యావరణ సం రక్షణ లో భాగంగా సంస్థ ఆవరణలో మొక్కను నాటారు. నిరంతరం వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంస్థ వారిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ . శ్రీనివాసరావు స్వామి, ధోని కోదండ స్వామి, సూర్యనారాయణ రెడ్డి స్వామి,టీ . కృష్ణ, సంస్థ సభ్యులు అప్పలకొండ, సత్తిబాబు, నాయుడు, సూరి చందర్రావు, దానయ్య మొదలైన వారు పాల్గొన్నారు.

## బహుజన సమాజ్ పార్టీ చర్ల మండలం అధ్యక్షులుగా చల్లగుండ్ల సతీష్ చౌదరి.

- మండల ఇన్చార్జిగా సామల ప్రవీణ్ నియామకం.
- చర్ల మండల బహుజన వర్గాల అభివృద్ధి కోసం బీఎస్పీ నిరంతరం కృషి చేస్తుంది.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 04,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చెసారు. ఈ సమావేశం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు కొండా చరణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్చార్జి తడికల శివకుమార్ పాల్గొని మాట్లాడారు. దేశంలో ఉన్న అన్ని వర్గాల ప్రయోజనం కొరకు సర్వజన హితాయా. సర్వజన సుఖాయా... అనే నినాదంతో బెహన్ జి కుమారి మాయవతి నాయకత్వంలో ముందుకెళ్తున్న రాజకీయ వేధిక అన్నారు. ఎస్ సీ, ఎస్ టీ, బీసీ మైనారిటీ నిరుపేద వర్గాలందరూ బహుజన్ సమాజ్ పార్టీ సామాజిక పరివర్త ఉద్యమంలో భాగస్వామ్యులు అవ్వాలన్నారు. అనంతరం చల్లగుండ్ల సతీష్ చౌదరిని పార్టీలోకి ఆహ్వానించి చేర్చుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ నిర్మాణం కోసం చల్లగుండ్ల సతీష్ చౌదరిని చర్ల మండల పార్టీ అధ్యక్షులుగా నియమించారు. నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా, చర్ల మండల పార్టీ ఇన్చార్జిగా సామల ప్రవీణ్ ని, నియోజకవర్గ కోశాధికారిగా, దుమ్ముగూడెం మండలం పార్టీ ఇన్చార్జిగా కొప్పుల నారాయణని నియమించారు. పార్టీలో నూతనంగా భాద్యతలు స్వీకరించిన వారికి శుభాకాంక్షలు తెలుపుతూ పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తారని ఆశిస్తున్నామని అన్నారు. నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులు సతీష్ చౌదరి మాట్లాడుతూ తన పై నమ్మకంతో బాధ్యతలు ఇచ్చినందుకు సంతోషం వ్యక్తం చేశారు. పార్టీ తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయబోనని, కచ్చితంగా పార్టీ అభివృద్ధి కోసం, బహుజన ప్రజల వర్గాల ప్రయోజనాల కోసం కృషి చేస్తానని తెలిపారు. పార్టీలోకి ఆహ్వానించి నందుకు బాధ్యతలు అప్పజెప్పి నందుకు పై కమిటీ నాయకులకు పార్టీకి ధన్యవాదాలు తెలియజేశారు.

## డ్యూటీలో ఉన్న పోలీస్ కానిస్టేబుల్ నీ కొట్టిన వ్యక్తికి జరిమానా.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),డిసెంబర్ 04,** డ్యూటీలో ఉన్న పోలీస్ కానిస్టేబుల్ కొట్టిన వ్యక్తికి జరిమానా విధిస్తూ కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయ మూర్తి పాటిల్ వసంత్ తీర్పు చెప్పారు. 2023 జూలై 16 న కొత్తగూడెం త్రి టౌన్ కానిస్టేబుల్ కె. వేణుగోపాల్ అర్ధ రాత్రి డ్యూటీ లో ఉండగా కొత్తగూడెం రైల్వే స్టేషన్ దగ్గర టీ ఎస్ – 28– 5180 మోటార్ సైకిల్ మీద టేకులపల్లి కి చెందిన మాలోక్ అశోక్ రాగా ఆపి బ్రీత్ అనలైజర్ ను పెట్టి ఊదమనగా అనగా అందుకు నిరాకరించి, కింద పడి వేసి కొట్టగా తలకు బలమైన గాయమై, కుడి చేతి చిటికెన వేలుకు ఫ్రాక్చర్ అయినది. వెంటనే కొత్తగూడెం త్రి టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ ఎమ్. సోమేశ్వర్ కు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు అనంతరం ఛార్జిషీట్ చేశారు. కోర్టులో ఎనిమిది మంది సాక్షులను విచారించారు. మాలోతు అశోక్ పై నేరం రుజువు కాగా 4000/- రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ ను పిడివిడి లక్ష్మి నిర్వహించగా, కొత్తగూడెం కోర్టు లైజాన్ ఆఫీసర్ ఎస్. కె. ఘని (కోర్టు డ్యూటీ ఆఫీసర్) పిసి బి.రవి లు సహకరించారు.

## చిన్నారులకు పుస్తకాలు పంపిణీ చేసిన వీఎంఆర్డిఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్

- తనకు శుభాకాంక్షలు తెలుపుతూ పుస్తకాల అందించిన వారికి కృతజ్ఞతలు
- బొకేలకు బదులుగా పుస్తకాల స్వీకరించిన విఎంఆర్డీఏ చైర్మన్



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి (రవికుమార్ ) డిసెంబర్ 04 :** విఎంఆర్డిఏ చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన ఎం.వి ప్రణవ్ గోపాల్ కొత్త సంప్రదాయానికి శ్రీకారం చుట్టారు. తొలి రోజు నుంచి ఆదర్శంగా నిలుస్తూ, నిర్ణయాలను అమలు చేస్తున్నారు. తనకు శుభాకాంక్షలు తెలియజేయడానికి వచ్చేవారు పుష్పగుచ్చాలను తీసుకురావద్దని తొలిరోజే స్పష్టం చేశారు. వాటికి బదులుగా పుస్తకాలు, పెన్నులు ఇవ్వవచ్చునని వాటిని చిన్నారులకు అందిస్తానని ఆయన ప్రకటించారు. అదేవిధంగా ప్రణవ గోపాల్ కి శుభాకాంక్షలు అందించడానికి వచ్చిన పలువురు పుస్తకా లను తీసుకువచ్చి అందజేశారు. వీటన్నింటిని స్వయంగా విఎమ్ ఆర్డిఏ చైర్మన్ వివిధ ఆశ్రమాలలో చదువుకుంటున్న చిన్నారులకు తీసుకువెళ్లి అందజేశారు. అదేవిధంగా విఎమ్మార్డీఏలో పనిచేస్తున్న క్రింది స్థాయి ఉద్యోగులను గుర్తించి వారి పిల్లలకు సైతం ఈ పుస్తకాలను అందజేశారు. పుస్తకాలను స్వీకరించిన చిన్నారులు, ఉద్యోగులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. చిన్నారులు ఉన్నత ఆశయాలతో చదువుకోవాలని దేశానికి అవ సరమైన విలువైన మానవ వనరులుగా నిలవాలని ఈ సందర్భంగా ప్రణవ్ గోపాల్ చిన్నారులకు సూచించారు. తన ఆలోచనకు మద్దతు నిస్తూ పుస్తకాలు అందజేసిన శ్రేయోభిలాషులకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా ఇదే విధానాన్ని తాను కొనసాగిస్తానని తెలిపారు.

# 5వ విశాఖ ఆర్గానిక్ మేళా వర్షాల కారణంగా వాయిదా

- డిసెంబర్ 12వ తేది నుండి15వ తేది వరకు ఆర్గానిక్ మేళా ప్రకృతి ఆధారిత పంటలె ఆరోగ్యకరం పి వి మాధవ్, శాసనమండలి మాజి సభ్యులు



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి (రవికుమార్ ) డిసెంబర్ 04 :** 5 వ విశాఖ ఆర్గానిక్ మేళా వర్షాల కారణంగా వాయిదా వేశామని శాసనమండలి మాజి సభ్యులు పి వి మాధవ్ అన్నారు. ఈ మేరకు బుధవారం ఉదయం మద్దిలపాలెం ఎయు గ్రౌండ్ లో కలిసిన విలేఖరులతో ఆయన మాట్లాడారు. ఆర్గానిక్ మేళా డిసెంబర్ 12 వ తేది నుండి 15 వ తేది వరకు ఆంధ్రా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల గ్రౌండ్ లో జరుగుతుంది అని అన్నారు. గో ఆధారిత ప్రకృతి వ్యవసాయ దారుల సంఘం నేతృత్వంలో జరిగే ఈ ఆర్గానిక్ మేళా ను ప్రతి ఒక్కరూ ఆదరించాలని ఆయన కోరారు. భారత కిసాన్ సంఘ్ జాతీయ కార్యవర్గ సభ్యులు జలగం కుమార్ స్వామి మాట్లాడుతూ 5 వ సంవత్సరం నిర్వహిస్తున్న ఈ మేళా ను విజయవంతం చేయాలని కోరారు. ప్రకృతి ఆధారిత పంటలను ఆహారంగా తీసుకుంటే ఆరోగ్యకరం అన్నారు. రసాయన ఎరువులు, రసాయన క్రిమి సంహారక మందులు వినియోగించి పండించే పంటలు అనారోగ్యం కలిగిస్తాయని, పర్యావరణానికి నష్టం కలుగుతుందని వివరించారు. గో ఆధారిత ప్రకృతి వ్యవసాయ దారుల సంఘం జిల్లా అధ్యక్షులు దాట్ల సుబ్రహ్మణ్య వర్మ మాట్లాడుతూ ఈ మేళాలో 12 వ తేదీన ఉదయం 10 గంటలకు రైతుల సమ్మేళనం, 13 వ తేదీన మీ ఆరోగ్యం మీ చేతిలో, 14 వ తేదీ ఫుడ్ ప్రాసెసింగ్, 15 వ తేదీ మిద్దె తోటలు కార్యక్రమాలు నిర్వహించడం జరిగుతోంది అన్నారు. ఈ కార్యక్రమంలో పాలెం నేచురల్స్ అశోక్, సత్వా నేచురల్స్ మధుసూదన్ రెడ్డి, అవని ఆర్గానిక్స్ ఉషా గజపతి రాజు, రిషి, ఉదయ్, అశోక్ కుమార్, చలపతిరావు, పైడం నాయుడు, సత్యనారాయణ, రవి, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో రెవెన్యూ సదస్సుల నిర్వహణకు పక్కా ఏర్పాట్లు

- రెవెన్యూ మంత్రి, రెవెన్యూ ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి వివరించిన కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్
- డిసెంబర్ 06 నుంచి 156 గ్రామాల్లో సదస్సుల నిర్వహణకు షెడ్యూల్ పూర్తయినట్లు వెల్లడి



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 04 :** జిల్లాలో రెవెన్యూ సదస్సుల నిర్వహణకు పక్కా ఏర్పాట్లు చేశామని, సంబంధిత అధికార బృందాలను నియమించామని జిల్లా కలెక్టర్ ఎం. ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. ఈ నెల 06వ తేదీ నుంచి జిల్లా వ్యాప్తంగా 156 గ్రామాల్లో సదస్సులను నిర్వహించేందుకు ప్రణాళిక తయారు చేసుకున్నామని తెలిపారు. రాష్ట్ర రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (రెవెన్యూ) ఆర్.పి.సిసోడియా బుధవారం విజయవాడ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్న కలెక్టర్ ఈ మేరకు జిల్లాలో చేపట్టబోయే చర్యలను వివరించారు. ప్రతి మండలానికి ఒక్కో ప్రత్యేక అధికారిని నియమిస్తున్నామని, వివిధ విభాగాల అధికారులు, సిబ్బందితో కలిపి బృందాలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. 11 మండలాల పరిధిలో గుర్తించిన గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు ఏర్పాటుపై ఇప్పటికే క్షేత్ర స్థాయి అధికారులకు శిక్షణ అందజేశామని, అవగాహన కల్పించామని పేర్కొన్నారు. సదస్సు జరిగే చోటనే సాంకేతిక సిబ్బందిని అందుబాటులో ఉంచుతామని, ప్రజల నుంచి వచ్చే వినతులను స్వీకరించి ఆన్లైన్ చేస్తామని వివరించారు. గ్రామీణ పరిధిలో గ్రామల వారీగా, పట్టణ పరిధిలో వార్డుల వారీగా రెవెన్యూ సదస్సులను నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. కలెక్టరేట్ వీసీ హాలు నుంచి జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, కలెక్టరేట్ ఏవో ఈశ్వరరావు, డి. సెక్షన్ సూపరింటెండెంట్ గణపతి ఇతర అధికారులు పాల్గొన్నారు.


# రాష్ట్రస్థాయి సాఫ్టాల్ పోటీలకు ధర్మసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి దేవర కార్తీక్ ఎంపిక.



**సి కె న్యూస్ డిసెంబర్ 4 హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్** జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ధర్మసాగర్ 9వ తరగతి విద్యార్థి , దేవర కార్తీక్ ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయిలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అండర్ 17 విభాగంలో నిర్వహించబడిన సాఫ్టాల్ పోటీలలో విశేష ప్రతిభ కనబరిచి ,నిజామాబాదులో డిసెంబర్ 7 నుండి 9 వరకు మూడు రోజులపాటు జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు బి ప్రసన్న తెలియజేశారు . పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో ధర్మసాగర్ మండల విద్యాధికారి డాక్టర్ రామ్ధన్ దేవర కార్తీక్ అభినందించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# వాయు కాలుష్యాన్ని నియంత్రిద్దాం.

- డాక్టరు మధు వరణ్ జిల్లా ఎన్ సి డి అధికారి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 04,**డిసెంబర్ 2 నుండి 8 వరకు వాయు కాలుష్య నివారణ పక్షోత్సవాలు కార్యక్రమంలో భాగంగా ఈ రోజు జడ్పీహెచ్ఎస్ ఆనందఖని పాత కొత్తగూడెం స్కూల్ నందు విద్యార్థులకు వాయు కాలుష్య నియంత్రణ గురించి అవగాహన కల్పించి వారిచే ప్రతిజ్ఞ చేయించారు.
గడువు తీరిన వాహనాలు వాడటం ద్వారా కాలుష్యం చెట్లను నరకడం వ్యవసాయ అనర్థాలను తగల బెట్టడం విద్యుత్ అవసరాలకు బొగ్గు మండించడం పరిశ్రమల నుండి వచ్చే వాయు కాలుష్యం మొదలగు కారణాలవలన గాలి లో స్వచ్ఛత తగ్గిపోయి ఆక్సిజన్ శాతం క్షిణించి మానవ మనుగడకు పెను ప్రమాదం ముంచుకొచ్చే అవకాశం ఉన్నదని తెలియచేసారు. ప్రతి ఒక్కరు కొత్త మోక్కల ను నాటడం ద్వారా, చెట్లను పెంచడం ద్వారా, వాయ కాలుస్యని తగ్గించవచ్చునని తెలియచేసారు.
ఈ కార్యక్రమం లో డాక్టరు మధువరణ్ జిల్లా ఎన్ సి డి అధికారి, డాక్టరు రాకేష్ వైద్యాధికారి, రాం ప్రసాద్ హెచ్ ఇ ఓ , స్కూల్ ప్రిన్సిపాల్ రంజిత్ కమల రమణ పాల్గొన్నారు.

# డివైఎఫ్ఐ నూతన కమిటీ ఎన్నిక.

- అధ్యక్ష కార్యదర్శులుగా ఆదినారాయణ, సతీష్ బాబు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),డిసెంబర్ 04,** భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ భద్రాచలం పట్టణ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం స్థానిక సాంబర్ ఆఫ్ కామర్స్ బిల్డింగ్ ఆవరణలో జరిగిన డివైఎఫ్ఐ విస్తృస్థాయి జనుల బాడీ సమావేశంలో 15 మందితో నూతన కమిటీని ఎన్నుకోగా పట్టణ అధ్యక్షులుగా ఆదినారాయణ కార్యదర్శిగా దారిశెట్టి సతీష్ బాబు కోశాధికారిగా వాకధాని మురళి తో పాటు 15 మంది నీ పట్టణ కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ సంఘం ఆధ్వర్యంలో యువతీ యువకులు ఎదుర్కొంటున్న సమస్యలపై డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరంతరంగా పోరాటం నిర్వహించేందుకు కార్యక్రమాలు రూపొందించు కుంటామని తెలిపారు. యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసలుగా మారకుండా ఒక చిన్న సంస్థల సహకారంతో పలు సామాజిక సేవా కార్యక్రమాలు రూపొందించి యువతను సత్మార్గంలో పెట్టేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పాలకుల అవలంబిస్తున్న యువజన వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తామని పట్టణ వ్యాప్తంగా 20 వార్డులలో యువతీ యువకులు గుర్తించి స్థానిక కమిటీలను ఏర్పాటు చేస్తామని ఆ కమిటీల ద్వారా స్థానిక సంస్థల పరిష్కారం కోసం నిరంతరం కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వరూప గౌతమి శ్రీ ప్రియ ప్రదీప్ శ్రీను రాజు పృథ్వి బాబు తదితరులు పాల్గొన్నారు

# అర్హులైన నిరుపేదలకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు లక్కీ డిప్ పద్ధతిలో కేటాయించాలి.

- భద్రాద్రి యోజన అభివృద్ధి ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు గడ్డం శ్రీరామ్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),డిసెంబర్ 04,** భద్రాద్రి యోజన అభివృద్ధి ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు గడ్డం శ్రీరామ్ పిలుపుమేరకు డబుల్ బెడ్ రూమ్ ఆశావాహుల తో భద్రాచలంలోని తెలంగాణ హరిత హోటల్ లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు గడ్డం శ్రీరామ్ మాట్లాడుతూ భద్రాచలంలో ఇవ్వబోయే డబుల్ బెడ్ రూమ్ విషయంలో ప్రజలకు ఏ నిబంధన మేరకు ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇస్తున్నారని వివరాలు తెలియజేయాలన్నారు. భద్రాచలం ఏజెన్సీ ఏరియా అలాగే ఇక్కడ ఎంతో కాలం నుంచి తరతరాలుగా జీవిస్తున్నటువంటి పేదలు వారి పిల్లలు ఉన్నారు మొదటగా వారిని పేద వారిగా గుర్తించాలని, వలస వచ్చిన వారు ఎంతో మంది ఉన్నారు వారికి ఈ ఏరియాలో ఆధార్ కార్డు మార్చకూడదు, అలాగే వారికి డబల్ బెడ్ రూమ్లు ఇల్లు ఇవ్వకూడదు, కరకట్ట పైన ఇళ్ల నిర్మాణం చేస్తే అక్రమంగా ఇళ్ల నిర్మాణం చేసిన వారి పైన చర్య తీసుకోకుండా వారికి డబల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలని అధికారులు చూడటాన్ని భద్రాద్రి యోజన అభివృద్ధి ఫోరం ఖండిస్తుందన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇళ్లను ఏ నియమ నిబంధన ప్రకారం భర్తీ చేస్తున్నారో ఇక్కడున్న అధికారులు ప్రజా ప్రతినిధులు గ్రామసభ ద్వారా తెలపలన్నారు. భద్రాచలంలో పుట్టిన అర్హులైన పేదను గుర్తించి ఇంతకు ముందు ఇంటి స్థలం ఇందిరమ్మ పథకం ఇల్లు పొందని వారిని గుర్తించి ఆ పేదలందరికీ కూడా ఒక యూనిట్ గా చేసి వారి సంబంధించిన పేర్లను లక్కీ డిప్ ద్వారా గ్రామ సభలో నిర్ధారణ చేసి లబ్ధిదారుల ను నిర్ణయించాలని భద్రాద్రి యోజన అభివృద్ధి ఫోరం డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి యోజన అభివృద్ధి ఫోరం మహిళా అధ్యక్షురాలు నక్క రత్నకుమారి, కార్యదర్శి శాంత కుమార్, కోఆర్డినేటర్ శివ, ఇస్రం రమేష్ బాబు, శ్రీనివాస్, వీరమని, అన్నకుమారి, కళ్యాణి,భవాని, వేణు, సాయి తదితరులు పాల్గొన్నారు.

# తోటి వారికి సహాయం చేయడమే మాగంటి సూర్యంకి ఇచ్చే నిజమైన నివాళి.....

- మాగంటి ప్రసాద్ బాబు రమేష్ బాబు
- దుప్పట్లు పంపిణీ చేసిన మాగంటి కుటుంబ సభ్యులు......!




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 04,**ఏజెన్సీ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతోపాటు అవకాశం ఉన్న మేరకు తోటి వారికి సహాయం పడటమే మాగంటి సూర్యంకి ఇచ్చే నివాళి అని లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థల డైరెక్టర్లు మాగంటి ప్రసాద్ బాబు రమేష్ బాబులు స్పష్టం చేశారు. బుధవారం పట్టణంలోని సాయిబాబా గుడి పరిసర ప్రాంతాలలో ఉన్నటువంటి వృద్ధులకు దివ్యాంగుల కు శీతాకాల నేపథ్యంలో షిరిడి సాయిబాబా ఆలయ మాజీ అధ్యక్షులు లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థల వ్యవస్థాపకులు మాగంటి సూర్యం జ్ఞాపకార్థం దుప్పట్లను పంపిణీ చేసి ఆహార పొట్లాలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాగంటి సూర్యం పేరు మీద అన్నదానం తో పాటు వృద్ధులకు దివ్యాంగుల కు దుప్పట్లను పంపిణీ చేస్తున్నామని గుర్తు చేశారు. ఈ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్న లక్ష్యంతో విద్యా సంస్థను ఏర్పాటు చేసి ఎంతోమంది ఈ ప్రాంత విద్యార్థులను ఉన్నత స్థాయిలో నిలబెట్టిన మాగంటి సూర్యం మన మధ్యలో లేకపోయినా ఆయన చూపిన బాటలో పయనిస్తూ ఆన ఆయన ఆశయాలను కొనసాగించేందుకు ప్రతిక్షణం శ్రమిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాగంటి సూర్యం మనవడు సాయి సూర్య తో పాటు విద్యా సంస్థల సిబ్బంది పాల్గొన్నారు

# పెన్షనర్ల సదస్సును జయప్రదం చేయండి

జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం అర్బన్:** ఈనెల ఎనిమిదిన ఖమ్మంలో నిర్వహించే పెన్షనర్ల సదస్సును జయప్రదం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షన్దారుల సంఘం (ఎస్ జిపిఏటి) ఖమ్మంజిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా పరిషత్ -సమావేశ మందిరంలో ఎస్ జిపిఏటి జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య అధ్యక్షతన సన్నాహాక సమావేశం నిర్వహించారు. ఈ -సందర్భంగా పరిశ పుల్లయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ పెన్షన్దారుల సంఘం (ఎస్ జిపిఏటి) ఆధ్వర్యంలో ఈనెల ఎనిమిదిన జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో పెన్షనర్ల సదస్సు -నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సదస్సులో ప్రధాన వక్తగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు అర్విణి రాజేంద్రబాబు వక్తలుగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంవి నర్సింహారావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వి. రాంమోహన్ లు హాజరవుతారని పుల్లయ్య -తెలిపారు. ఈ సదస్సులో పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యల గురించి చర్చించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ పెన్షన్దారులందరూ ఈ సదస్సుకు హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కన్నెకంటి కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు పెదమాళ్ళ సత్యనారాయణ, గుబ్బల వెంకటేశ్వరరావు, ఎండి అబ్దుల్ జబ్బార్,రాయల రవికుమార్, పమిడిమర్రి వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# కరదీపిక విడుదల వేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎల్ భాస్కర్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 04,**భద్రాద్రి జిల్లాలో బుధవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎల్ భాస్కర్ ప్రజా ఆరోగ్యం కుటుంబ సంక్షేమం పై ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య ఆరోగ్య అధికారులకు కరదీపిక విడుదల చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కరదీపిక గ్రామీణ స్థాయిలో పనిచేసే ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తల కు దోహద పడుతుందని తెలిపారు. ఈ కరదీపిక లోని అంశాలను ప్రజలకు ఆరోగ్య కార్యక్రమాల మీద అవగాహన కల్పిస్తుంది. ఈ కార్యక్రమంలో డివై డిఎం, హెచ్ ఓ డాక్టర్ ఎం. సుకృత, ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్. బాలాజీ నాయక్, డాక్టర్.స్పందన, డాక్టర్. కళ్యాణ్ ఈ వై డి ఈ ఎం ఓ మహమ్మద్ ఫైస్ మోహివుద్దీన్ పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి.

- ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బత్తుల రామారావు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 04,** భద్రాద్రి జిల్లా కోర్ట్ లో డిసెంబర్ 14వ తారీకున (శనివారం) జరిగే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బత్తుల రామారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాబట్టి తమ మీద కానీ, తమకు తెలిసిన వాళ్ల మీద కానీ, తమ బంధువుల మీద కాని ఏమైనా కేసులు ఉన్నట్లైతే వాటిని (కాంప్రమైజ్ ) రాజీ చేసుకోవచ్చని అన్నారు. యాక్సిడెంట్ కేసులు, సివిల్ కేసులు, చీటింగ్ కేసులు, చిట్ పన్డ్ కేసులు,
భూత గాదాలు కు సంబంధించిన కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్నచిన్న దొంగతనం కేసులు, ట్రాఫిక్ చాలాన్, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, కుటుంబ తగాదాలు, బ్యాంకు కేసులు, టెలిఫోన్ కేసులు, కొట్టుకున్న కేసులు, సైబర్ క్రైమ్ కేసులు ఈ లోకదాలత్ లో రాజీ చేసుకుని, కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## మహిళల హక్కుల రక్షణకై వీరనారి సావిత్రిబాయి పూలే మహిళా సంఘం కృషి చేస్తుంది.

జిల్లా నాయకురాలు పి ఆర్ దేవి



సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం : వీర నారి సావిత్రిబాయి పూలే మహిళా సంఘం ఆధ్వర్యంలో జిల్లా కమిటీ సమావేశం చిప్ప సత్యవతి అధ్యక్షతన జరిగింది . ఆ సంఘం జిల్లా నాయకురాలు పి ఆర్ దేవి మాట్లాడుతూ మహిళలపై హింస హత్యాచారాలు వేధింపులకు వ్యతిరేకంగా మహిళల హక్కుల రక్షణకై వీరనారి సావిత్రిబాయి పూలే మహిళా సంఘం కృషి చేస్తుందని అన్నారు . ఆర్థిక రాజకీయ సాంస్కృతిక సామాజిక రంగాల్లో మహిళలకు సమానత్వం కోసం కృషి చేస్తుందని అన్నారు ఖమ్మం జిల్లాలో సంఘం యొక్క జిల్లా మహాసభలు ఈనెల 8న జడ్పీ హాల్లో జరగబోయే మహాసభలకు సంఘం సభ్యులంతా సన్నద్ధం కావాలని కోరారు . జిల్లా నలుమూలల నుంచి మండల కేంద్రాల నుండి మహిళలు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు . మహాసభల్లో తీసుకునే నిర్ణయాలు రాష్ట్రంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి కౌన్సిలింగ్ కుటుంబ తగాదాలు వాళ్లకి చట్టం ద్వారా అందాల్సిన న్యాయం మరియు వారి సమస్య పరిష్కారం అయ్యేవరకు మహిళలకు తోడుగా ఈ సంఘం పనిచేస్తుందని అన్నారు . మహిళలు ఒక సమస్యపై పోలీస్ స్టేషన్కు వెళ్లిన సరిగ్గా కౌన్సిలింగ్ నిర్వహించడం లేదని వారు తిరిగి తిరిగి సమస్య పరిష్కారం కాక వెని తిరిగి ఎళుతున్నారని వాపోయారు . ప్రభుత్వం మహిళల రక్షణకై కొత్త చట్టాలను తీసుకురావాలని కోరారు . మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు సరిగా కావట్లేదని మహిళలకు 50 శాతం రిజర్వేషన్ చట్టసభల్లో అమలుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమానికి హాజరైన సంఘం జిల్లా నాయకులు భూక్యామణి , ఇనపనూరి నాగలక్ష్మి , కటకం లక్ష్మి , కామన అనంతలక్ష్మి , మండల భవాని , సమైక్య సర్వీసెస్ సామ్రాజ్యం , ఎస్.కెఫాతిమా , వి లక్ష్మి , పి.ఉష , పి.దేవకర్ణ , ఎం శోభ తదితరులు .

## అరుదైన వైద్య చికిత్స ను అందించి ప్రాణం కాపాడిన యశోదా హాస్పిటల్స్ బృందం




సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం : ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో హైదరాబాద్ సోమాజిగూడ యశోదా హాస్పిటల్స్ %వీణ, ఐవీ% (పల్మనరీ అండ్ క్రిటికల్ కేర్ , గోల్డ్ మెడలిస్ట్) డాక్టర్ విశ్వేశ్వరన్ బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ ఖమ్మం జిల్లా మరిపెడ బంగ్లా కు చెందిన పేషంట్ శ్రీనివాస్ వెంకటిని ఇంటర్స్టిషియల్ లంగ్ డిసీజ్ అనే తీవ్రమైన ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతు యశోదా హాస్పిటల్ కు వచ్చాడని అతన్ని అబ్జర్వేషన్ లో పెట్టి పర్యవేక్షించమని అన్నారు . యశోదా హాస్పిటల్స్‌లో చేరినప్పుడు , రోగి అత్యవసర పరిస్థితిలో ఉండి , ఊపిరితిత్తుల ఆక్సిజన్ సపోర్టును అత్యధికంగా అవసరపడుతున్నాడు . వెంటనే ఐసీయూ లో చేరిన రోగికి , డాక్టర్ విశ్వేశ్వరన్ మరియు అతని బృందం తీవ్రమైన చికిత్స అందించారు . వెంటిలేటర్ మద్దతులో ఉన్న రోగి , నిపుణుల పర్యవేక్షణలో మెరుగుపడి , వెంటిలేటర్ నుండి అవలంభించి , చివరకు ఆక్సిజన్ లేకుండా రోజువారీ కార్యకలాపాలను పూర్తి చేయగలిగాడు . ఇంటర్స్టిషియల్ లంగ్ డిసీజ్ (%×ూణ%) అనేది తీవ్రమైన , ప్రాణాంతక పరిస్థితి కావడం వల్ల , దీని నిర్వహణ కోసం నిపుణుల వైద్య సంరక్షణ అవసరం . గతంలో ఇది మానవికంగా నియంత్రించలేనిది గా భావించబడింది , కానీ ఇప్పుడు సమయానికి గుర్తింపు మరియు సమర్థవంతమైన వైద్యంతో దీన్ని బాగా నిర్వహించవచ్చు. బ్రాంకోస్కోపీ , క్రయోలంగ్ బయోప్సీ వంటి ఆధునిక పరికరాలతో , %×ూణ% ను సరిగ్గా నిర్ధారించవచ్చు అన్నారు . ఒకటి , ఆక్సిజన్ అవసరమయ్యే %×ూణ% రోగుల కోసం ఊపిరితిత్తుల నాటింపుపరిచయాలు కొత్త జీవితం ఇవ్వగలవు . యశోదా హాస్పిటల్స్ ఆ పరిమితి కలిగిన రోగులకు ఊపిరితిత్తుల నాటింపుపరిచయాలను నిర్వహించి , నూతన జీవితాన్ని ఇచ్చేందుకు ప్రావీణ్యం కలిగి ఉంది .

## కల్తీ నర్సయ్య దొర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణి



సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం : శ్రీరామ నగర్ రోడ్ నెంబర్ 10 కాలనీ వాసులకు చలికాలంలో ఇబ్బందులను గుర్తించి కల్తీ నర్సయ్య దొర చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మెన్ డా. చీమల కోటేశ్వరమ్మా అక్కడ నివసించే నిరుపేద కుటుంబాలకు దుప్పట్లు పంపిణి చేశారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మా నాన్న నీ స్పూర్తిగా తీసుకొని ఎన్నెనో సేవ కార్యక్రమలు చేయడం జరుగుతుంది అని చెప్పారు . కరీంనగర్ పట్టణానినికి చెందిన డా. ఎస్.వి.ఆర్ వెంకటేష్ సంస్థ చేస్తన్న కార్యక్రమలను అభినందించారు . ఈ కార్యక్రమం లో సంస్థ సభ్యులు ఇసనపల్లి నగేష్ , చీమల సాగర్ , పి.శరత్ కుమార్ కుమార్ పాల్గొన్నారు .

# రాజీ మార్గమే రాజ మార్గం.. రాజీ పడడానికి అవకాశం ఉన్న అన్ని కేసులలో రాజీ పడవచ్చు...

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ టి. రాజగోపాల్
- ఈ నెల 14న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి.. జిల్లా ప్రధాన న్యాయమూర్తి
- జిల్లా కోర్టు లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహణపై పాత్రికేయుల సమావేశం నిర్వహించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి




సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, డిసెంబర్- 4:రాజీ మార్గమే రాజా మార్గమని, రాజీ పడదగ్గ కేసులలో రాజీ పడి సత్వర న్యాయం పొందాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ టి. రాజగోపాల్ అన్నారు. బుధవారం జిల్లా కోర్ట్ లోని న్యాయ సేవాధికార సంస్థ హాల్లో ఈ నెల 14న చేపట్టబోయే జాతీయ లోక్ అదాలత్ నిర్వహణపై పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ, లోక్ అదాలత్ లను కక్షిదారులు సద్వినియోగం చేసుకోని త్వరితగతిన కేసులను పరిష్కరించుకోవాలని అన్నారు. రాజీ మార్గంలో కక్షిదారులు లోక్ అదాలత్ లను సద్వినియోగం చేసుకొని తమ కేసులను శాంతియుతంగా పరిష్కరించుకోవాలన్నారు. సుప్రీంకోర్టు, రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు ఈ నెల 14న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు తెలిపారు. కేసులను రాజీతో ముగించేందుకు ఇలాంటి లోక్ అదాలత్ లు ఉపయోగ పడతాయన్నారు. ఎలాంటి ఫీజు లేకుండా న్యాయ సేవా సంస్థ సహకారంతో కేసులను పూర్తి చేసుకోవచ్చని ఆయన తెలిపారు.

కేసులు రాజీ చేసుకోవడం ద్వారా అప్పీలు చేసుకోవడం ఉండదని, కోర్టు చుట్టూ తిరిగితే సమయం, డబ్బు వృధా అవుతుందని, లోక్ అదాలత్ ద్వారా కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవాలని ప్రధాన న్యాయమూర్తి అన్నారు.

గత లోక్ అదాలత్ ద్వారా జిల్లాలో 10712 కేసులు పరిష్కరించి, రాష్ట్రంలో 7వ స్థానంలో నిలిచామన్నారు. ఇప్పటి వరకు జిల్లాలోని వివిధ కోర్టుల్లో 6277 కేసులు గుర్తించామని, ఇంకా కేసులు గుర్తించి, గత లోక్ అదాలత్ కంటే ఎక్కువ కేసుల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ నెల 14న వివిధ కోర్టుల్లో లోక్ అదాలత్ ప్రత్యేక బెంచ్ లు ఏర్పాటుచేస్తామన్నారు.

క్రిమినల్ కాంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంక్ రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులు, రోడ్డు ప్రమాదం, డ్రంక్ అండ్ డ్రైవ్, పెట్టి కేసులు, ఇతర రాజీపడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని ప్రధాన న్యాయమూర్తి తెలిపారు.

లోక్ అదాలత్ ద్వారా రాజీ మార్గంలో కేసుల పరిష్కారంతో కక్షిదారుల మధ్య సుహృద్భావ వాతావరణం తో పాటు, గ్రామాల్లో ప్రశాంతత నెలకొంటుందని ప్రధాన న్యాయమూర్తి తెలిపారు.

ఈ కార్యక్రమంలో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి చంద్రశేఖర రావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు నెరేళ్ల శ్రీనివాసరావు, న్యాయమూర్తులు, న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థులు గణిత శాస్త్రం, ఇంగ్లీష్ పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి.




- ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 04:
గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు గణిత శాస్త్రం మరియు ఇంగ్లీష్ పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని వారికి సులభ పద్ధతిలో అర్థమయ్యేలా సంబంధిత లెక్కలకు సంబంధించిన సూత్రాలతో పాటు ఇంగ్లీష్ కూడా అర్థమయ్యే రీతిలో బోధిస్తే పాఠ్యాంశాలు సులభంగా అవగతం చేసుకుంటారని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ వేదిక్ మాథ్స్ ఉపాధ్యాయులకు సూచించారు.

బుధవారం బీడీ కళాశాలలో వేదిక్ గణితం బుక్ లెట్స్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న గిరిజన విద్యార్థినీ, విద్యార్థులకు ముఖ్యంగా 3,4,5 వ తరగతి విద్యార్థులకు గణిత శాస్త్రం బోధించేటప్పుడు వారికి సులుభమైన పద్ధతిలో అర్థమయ్యే విధంగా కూడికలు, తీసివేతలు, గుణకారాలు, బాగాహారాలు గురించి తెలియజేయడమే కాక ముఖ్యంగా టేబుల్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. గణిత శాస్త్రం అంటే పిల్లలు భయపడకుండా చూడాలని, ప్రస్తుతం బేసిక్స్ పై ఏ పిల్లలైతే వెనుకబడి ఉన్నారో వారికి ఈ యొక్క వేదిక్ గణితం ద్వారా భయాన్ని పోగొట్టాలని, అందుకు ఆశ్రమ పాఠశాలలోని సహచర ఉపాధ్యాయుల సహకారం కూడా తీసుకోవాలని, ఏ పిల్లలైతే గణితంలో వెనుకబడి ఉన్నారో వారిని గుర్తించి వేదిక్ గణితం ఉపాధ్యాయులు వారిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. పిల్లలు తప్పనిసరిగా గణితము, ఇంగ్లీషు పదాలు అర్థం చేసుకోవడమే కాక చదవాలి రాయగలిగాలని అన్నారు. ప్రతిదీ పాఠశాలల్లోనే పిల్లలు అర్థం చేసుకొని నోట్ బుక్ లో రాసుకునే విధంగా చూడాలని, కఠినమైన పదాలు ఏమైనా ఉంటే దానికి సంబంధించింది హోంవర్క్ ద్వారా పిల్లల చేత రాయించుకొని చూడాలని ఏమాత్రం పొరపాటుగా రాసిన దానికి సంబంధించిన విషయాలు వెంటనే పిల్లలకు తెలియజేయాలని అన్నారు. అనంతరం మూడు నాలుగు ఐదు తరగతుల విద్యార్థిని విద్యార్థులకు ఇంగ్లీషు గణితం పట్ల రాయడం చదవడం సులభంగా అర్థమయ్యేలా రూపొందించిన ఈ పుస్తకం అన్ని పాఠశాలలకు సరఫరా చేసి దానిలోని అంశాలను పిల్లలకు తెలియజేయాలని అన్నారు.

అనంతరం వేదిక్ గణితం డైరెక్టర్ మురా హరి మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 22 ఇన్స్టిట్యూషన్లలో ఎస్సీ, ఎస్టీ బీసీ గురుకులాల్లో ఆరవ తరగతి నుండి పిల్లలకు నిర్వహించడం జరిగిందని, గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల జిపిఎస్ పాఠశాలల్లో చదువుతున్న గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు 12 మంది వేదిక్ గణితం ఉపాధ్యాయులు మరియు ఇద్దరు మానిటరింగ్ చేసుకుంటూ మూడు నెలల పాటు గణిత శాస్త్రంలోని ముఖ్యమైన అంశాలు పిల్లలకి అర్థం అయ్యే రీతిలో బోధించడం జరుగుతుందని, చాలామంది విద్యార్థులలో భయం అనేది పోయి లెక్కలు టెస్టులు పెట్టగా 100 శాతం మంది పిల్లలు పరీక్షలు బాగా రాశారని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో సహాయ డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఖమ్మం డిడి విజయలక్ష్మి, వేదిక్ మ్యాథ్స్ మానిటరింగ్ కోఆర్డినేటర్ అనుముల నిహారిక, ఏ సి ఎం ఓ రమణయ్య, ఏ టి డి ఓ అశోక్ కుమార్, జి సి డి ఓ అలివేలు మంగతాయారు మరియు వేదిక్ గణితం ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మౌంట్ ఎవరెస్ట్ పర్వతాన్ని అధిరోహించటానికి సహాయం చేయండి...

- నేపాల్లో ఉన్న ప్రపంచంలోనే అతిఎత్తైన మౌంట్ ఎవరెస్ట్ శిఖరం అధిరోహించుటకు గాను ఆర్థిక సహాయం అందించండి.




సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం : స్థానిక ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఖమ్మం జిల్లా , పెనుబల్లి మండలానికి చెందిన బర్మావత్ మోతీకుమార్ మాట్లాడుతూ నేను ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించడానికి నాకు వచ్చిన అవకాశమును సద్వినియోగం చేసుకొనటకు నాకు తగిన ఆర్థిక సహాయం అదించగలరని పత్రికా ముఖంగా కోరారు . ఇప్పటి వరకు ప్రపంచంలో అతి ఎత్తైన ధక్షిణ ఆఫ్రికా దేశంలోని " మౌంట్ కిలిమంజారో" మరియు రష్యా ఖడంలోని " మౌంట్ ఎల్ బ్రూజ్, -40 డిగ్రీలు" అను రెండు పర్వతాలు అధిరోహించి యున్నాను . మరలా ఇప్పుడు మన భారత దేశం తరుపున నేపాల్లోగల ప్రపంచంలోనే ఎత్తైన పర్వతాలలో ఒకటి అయిన "మౌంట్ ఎవరెస్ట్" పర్వతాన్ని అధిరోహించడానికి ప్రయత్నాలు చేస్తున్నాను అని అన్నారు . ఇన్ని పర్వతాలు అధిరోహించిన నాకు ఏవిధమైన ఆర్థిక వనరులు కలిగి ఉండి యుండలేదు. మరియు నాకు , నా తల్లి దండ్రులకు నివాసం ఉండుటకు నివాస్థలం కూడాలేదు . మా తల్లిదండ్రులు కూలీనాలీ పనులకు వెళ్ళితేగాని మా కుంటుంబం గడవని పరిస్థితి అని తెలియజేశాడు . కావున నా యందు దయవుంచి సహాయం అందించవలసిందిగా వేడుకున్నాడు . ఫోన్ పే 9346433658

## ఉల్లాసంగా... ఉత్సాహంగా...

- ఆట పాటలతో ఆర్టీసీ ఉద్యోగుల కోలాహాలం
- ఘనంగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఉద్యోగుల 2వ రోజు కార్తీకమాస వనబోజన మహోత్సవం
- వనభోజన మహోత్సవం డిపో మేనేజర్ గా చిరకాల గుర్తింపు
- ఖమ్మం డిపో మేనేజర్ దినేష్ కుమార్

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, డిసెంబర్ 4 : అత్యవసర సేవలు అందించే ఆర్టీసీ ఉద్యోగులందరూ కుటుంబ సమేతంగా ఒకచోట చేరి ఉల్లాసంగా.. ఉత్సాహంగా.. సతీసమేతంగా ఆటపాటలతో, సాంస్కృతిక కార్యక్రమాలతో కోలాహాలంగా రెండు రోజులపాటు గడపటం చిరస్మరణీయమని ఆర్టీసీ ఉద్యోగులు పలకరించుకోవడం గమనార్హం. బుధవారం ఖమ్మం డిపోలో డిపో మేనేజర్ దినేష్ కుమార్ అధ్యక్షతన రెండవ రోజు కార్తీకమాస వన మహెూత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ.. ఖమ్మం డిపో మేనేజర్ గా పనిచేయడం చిరకాలం గుర్తుండిపోయే అనుభూతిని కల్పించిందని అన్నారు. ఆర్టీసీ ఉద్యోగులందరూ ఇదేవిధంగా సుఖ సంతోషాలతో ఉండాలని, వారి సంక్షేమాభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. తమ సంస్థ ఎండి సజ్జనార్ ఉద్యోగులందరికీ వనమహోత్సవ కార్యక్రమానికి అవకాశం ఇవ్వడం చాలా సంతోషకరమని వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) రామయ్య, అసిస్టెంట్ మేనేజర్ (మెకానికల్) ప్రవీణ్ కుమార్, 300 మంది ఆర్టీసీ ఉద్యోగులు, ఆర్టిసి పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ కంచె భాస్కర్, కానిస్టేబుల్ ఉష తదితరులు పాల్గొన్నారు.



## విజయానికి మారుపేరు సయ్యద్ హుస్సేమ్, మోహన్ నాయక్






డిసెంబర్ 05 (సి కే న్యూస్) చేగుంట: కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన యూత్ కాంగ్రెస్ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేసి విజయానికి మారుపేరుగా మార్చిన దుబ్బాక నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా నూతనంగా విజయం సాధించిన సయ్యద్ ఉస్సామ్ మొద్దీన్ మరియు చేగుంట మండల్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులుగా విజయం సాధించి ఎన్నికైన మోహన్ నాయక్ శుభాకాంక్షలు తెలియజేస్తూన చేగుంట కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ,కాంగ్రెస్ పార్టీ మండల్ అధ్యక్షులు వడ్ల నవీన్ మండల్ జనరల్ సెక్రెటరీ, కొండి శ్రీనివాస్, ఎండి ముజామిల్, వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది,

# పూర్తయిన డబుల్ బెడ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలి..

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- పూర్తికాని ఇండ్లకు సంబంధించి నిధుల ప్రతిపాదనలు సమర్పించాలి.. కలెక్టర్
- ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కార్యాచరణ చేపట్టాలి.. కలెక్టర్
- డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇందిరమ్మ ఇండ్ల పై అధికారులతో సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, డిసెంబర్- 4:**జిల్లాలో నిర్మాణాలు, వసతులు పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో డబుల్ బెడ్ రూం ఇండ్లు, ఇందిరమ్మ ఇళ్ల పై అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 135 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తి స్థాయిలో, సౌకర్యాలతో లబ్ధిదారులకు అందజేతకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఇట్టి ఇండ్లకు గుర్తించిన అర్హుల జాబితా నుండి, దివ్యా%శీ%గులు, వృద్ధులు, ఒంటరి మహిళలు, నిరుపేద వారు ప్రాతిపదికన జాబితా ఎంపిక చేసి శనివారం లోగా అందజేయాలన్నారు. ఖమ్మం అర్బన్ లో నిర్మాణాలు పూర్తయి కేటాయింపుకు సిద్ధంగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో 4 ఇండ్లను ట్రాన్సజెండర్లకు ఇవ్వాలని కలెక్టర్ అన్నారు.

నిర్మాణాలు పూర్తయి, లబ్ధిదారులకు అందజేతకు సిద్ధంగా ఉండి, అర్హుల జాబితా సిద్ధం కాని ఇండ్లు 470 ఉన్నట్లు, వీటిలో స్వీకరించిన దరఖాస్తుల విచారణ పూర్తి చేసి, జాబితాను రెండు వారాల్లో సమర్పించాలన్నారు.

ఇండ్ల నిర్మాణాలు పూర్తయి, కనీస సౌకర్యాల కల్పన చేయాల్సిన ఇండ్లు జిల్లాలో 635 ఉన్నట్లు, ఇట్టి వాటిలో కనీస సౌకర్యాల కల్పనకు కావాల్సిన నిధులకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు.

జిల్లాలో నిర్మాణాలు పూర్తికాక, వివిధ స్థాయిల్లో ఉన్న నిర్మాణాలు పూర్తికి చర్యలు తీసుకోవాలని అన్నారు. సంబంధిత నిర్మాణదారులతో మిగులు పనులు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు.

పనులు గ్రౌండింగ్ అయి, పాక్షికంగా నిర్మాణాలు జరిగిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు జిల్లాలో 702 ఉన్నట్లు, వీటిని పూర్తికి నిధుల వివరాలు సమర్పించాలన్నారు.

ఈ సమీక్ష లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జెడ్పి సిఇఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, డిఆర్వో రాజేశ్వరి, హౌజింగ్ ఇఇ శ్రీనివాస రావు, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో చేనేత కార్మికులకు ఘనంగా సన్మానం.



**సికె న్యూస్ ప్రతినిధి ,ఖమ్మం :** తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలను పురస్కరించుకొని చేనేత కార్మికులతో ఘనంగా స్థానిక పటేల్ స్టేడియం నందు నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి తెలంగాణ పద్మశాలి సంఘ రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి హాజరయ్యారు . ఆయన చేతుల మీదుగా చేనేత కార్మికులను సన్మానించినారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 సంవత్సరాల నిండిన చేనేత కార్మికులకు ప్రమాదవశాత్తు మరణించిన వారికి 5 లక్షల బీమా వర్తిస్తుందని తెలియజేశారు . ఈ కార్యక్రమాన్ని శ్రీ విజయలక్ష్మి ఏడి ధ్వర్యంలో నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి సొసైటీ చైర్మన్ కుసుమ హనుమంతరావు , ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘ ప్రధాన కార్యదర్శి చిలకమర్రి శ్రీనివాస్ బాబు , ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు పెండెం జనార్దన్ , బండారు శీను , రిటైర్డ్ ఉద్యోగ విభాగ ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి కొండలరావు , యువజన విభాగ అధ్యక్షులు పులిపాటి సంపత్ కుమార్ , గూడూరు శ్రీను , సమల కోటేశ్వరరావు , పారుపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు .

## ఇరు కుటుంబాలను పరామర్శించిన - ఎమ్మెల్యే కోరం



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి ,డిసెంబర్ 04,** టేకులపల్లి మండలంలోని రామచంద్రపేట మాజీ సర్పంచ్ ఈసాల ఉపేందర్ తల్లి ఈసాల లక్ష్మి గుండెపోటుతో మృతి చెందింది. ఇదే గ్రామంలో ఈసాల బాయమ్మ గత కొన్ని రోజుల నుండి అనారోగ్య సమస్యతో బాధపడుతూ మృతి చెందారు. వీరిరువురు మంగళవారం మంగళవారం రోజున మరణించిన విషయం తెలుసుకొన్న స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య ఇరువురి కుటుంబాలను పరామర్శించారు. ఇరువురి కి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, కోయగూడెం మాజీ సర్పంచ్ ఉమా, ఇది గణేష్, రవి, సర్దార్, సుదీప్ తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 7న ఆటో మోటార్ క్యాబ్ బంద్ పోస్టర్ ఆవిష్కరణ

**2019 మోటారు వాహనాల చట్టం రద్దు చేయాలి**



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,డిసెంబర్ 04,** ఇల్లందు ఆటో కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ సెంటర్ అడ్డాలో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు, మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాయ వెంకన్న అధ్యక్షతన జరిగిన, సభలో నాయకులు షేక్ యాకుబ్ షావలి, తాళ్లూరి కృష్ణ, మద్ది మల్లేష్, చిన్నయ్య పాల్గొని మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం మోటార్ కార్మికులకు ఇచ్చిన ఎన్నికల వాగ్దానాలు అమలు చేయని ఎడల ఆటో సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో డిసెంబర్ 7వ తేదీన ఆటో క్యాబ్ వ్యాన్ తదితర వాహనాల బంద్ నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ బందును భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న ఆటో వ్యాన్, టాక్సీ, వాహనాలన్నీ బందులో పాల్గొనాలని, జిల్లావ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని, పిలుపునిచ్చారు.

గత ప్రభుత్వం మోటార్ కార్మికుల సమస్యలను విస్మరించిందని, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని సమస్యలను పరిష్కరిస్తానని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి అధికారంలోకి వచ్చిన అమలు చేయకపోవడం దురదృష్టకరమని అన్నారు. మోటార్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఆటో మెయింటెనెన్స్ కోసం సంవత్సరానికి 12 వేల రూపాయలు మహాలక్ష్మి పథకం ద్వారా నష్టపోతున్న వారికి నెలకు 6000 రూపాయలు చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆటోలకు థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ ప్రభుత్వమే చెల్లించాలి. 5 లక్షల ప్రమాద బీమా ను వెంటనే రెన్యువల్ చేసి 10 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో, పిల్లి మల్లేష్ ఎర్రయ్య భూషణం, అశోక్, చందర్, షేక్ సలీం, వినయ్ కోరి కుమార్ నహీం సింగ్ బాబా శివ కృష్ణ, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## యాజమాన్య నిర్లక్ష్య ఫలితమే హెడ్ ఓవర్ మెన్ మృతి.



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,డిసెంబర్ 04,**సింగరేణికి చెందిన రామగుండం ఏరియాలోని జీడీకే 7 ఎల్ఈపిలో డిసెంబర్ 3న జరిగిన ప్రమాదంలో హెడ్ ఓవర్ మెన్ సత్యనారాయణ మృతి చెందాడు. ఆయన మృతికి గోదావరి లోయ బొగ్గుగని కార్మిక సంఘం(జి ఎల్ బి కే ఎస్ )సెంట్రల్ కమిటీ సంతాపాన్ని తెలియజేస్తున్నది. మృతి చెందిన సత్యనారయణ భార్యాబిడ్డలకు,బంధుమిత్రులకు స్నేహితులకు యూనియన్ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నదని జనరల్ సెక్రెటరీ జే. సీతారామ య్య, రాష్ట్ర నాయకులు యం. డి. రాసుద్దీన్ తెలిపారు.జీడిపి.7 లేప్ లో జరిగిన ప్రమాదానికి పూర్తి బాధ్యత సింగరేణి యాజమాన్య%శీ% వహించాలని డిమాండ్ చేశారు. సింగరేణి యాజమాన్యం గనుల లో రక్షణ చర్యలను ఏమాత్రం పరిగణలోకి తీసుకోకుండా నిర్లక్ష్యం వహిస్తూ ఉత్పత్తి దాహం తో కనీస భద్రతా చర్యలు అమలు చేయకపోవడం వల్ల ఈ ప్రమాదం జరిగిందని ఐ ఎఫ్ టి యు భావిస్తున్నది. ప్రమాదానికి కారకులైన అధికారు లపై సమగ్ర విచారణలో జరిపించాలని అయన డిమాండ్ చేశారు.సత్యనారాయణ కుటుంబానికి ఉద్యోగం తగిన నష్టపరిహారాన్ని చెల్లించాలని డిమాండ్ చేస్తున్నది.ప్రమాదానికి కారకులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని భవిష్యత్తులో సింగ రేణిలో ప్రమాదాలు జరగకుండా కార్మికులు అధికారుల ప్రాణాలు కోల్పోకుండా చర్యలు తీసుకోవాల ని జి ఎల్ బి కే ఎస్. ఐ ఎఫ్ టి యు డిమాండ్ చేసింది.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి మెదక్ కలెక్టర్

**చేగుంట మండలంలోని పలు పాఠశాలలో తనిఖీలు**



**డిసెంబర్ 05 (సీ కే న్యూస్) చేగుంట :** చేగుంట మండలం రెడ్డిపల్లిలో ఉన్న కస్తూరి బాలికల పాఠశాలను సందర్శించిన మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం ముందుగా సూపర్ వైజర్లు తిన్న తర్వాతే విద్యార్థులకు వడ్డించాలని, అధికారులకు ఆదేశించారు. కేజీబీవీ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. కేజీబీవీలో వంట సామాగ్రిని భద్రపరిచిన గదిని తనిఖీ చేసి రిజిస్టర్లను,కూడా పరిశీలించారు. స్టాక్ వచ్చినప్పుడు రిజిస్టర్ లో ఎంట్రీ చేయాలని చెప్పారు. విద్యార్థుల సమక్షంలోనే స్టాక్ ను దించుకోవాలని సూచించారు. వంట సామాగ్రి కి సంబంధించిన వస్తువులు ఎక్స్పైరి డేట్ తప్పనిసరిగా చెక్ చేయాలని చెప్పారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో కలెక్టర్ సూచించారు. ఒకవేళ ఆహారం రుచికరంగా లేకపోతే తిరిగి మళ్ళీ వండి విద్యార్థులకు వడ్డించాలని చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా తలుపులు, కిటికీలు, గేట్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఎమ్మార్వోను ను ఆదేశించారు. పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణానికి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో తుఫాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి, తహసిల్దార్ సత్యనారాయణ, ఆర్ ఐ నర్సింగ్ యాదవ్, కస్తూరి గాంధీ, ఉపాధ్యాయురాలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు,

## ఘనంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సరం వీడ్కోలువేడుక



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,డిసెంబర్ 04,** టేకులపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ప్రథమ సంవత్సర విద్యార్థులు ద్వితీయ సంవత్సర విద్యార్థులకు వీడ్కోలు వేడుకను ఎంతో ఘనంగా జరిగాయి. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎచ్. వెంకటేశ్వరరావు పాల్గొని ప్రసంగించారు. ఇంటర్మీడియట్ స్థాయి వయసు ఎంతో సున్నితమైనదని, ఒడిదుడుకులమయమని కాబట్టి విద్యార్థులు ఈ వయసులో సమాజంలోని చెడు వ్యసనాలకు బానిస కాకుండా, క్రమశిక్షణతో తమ జీవితంలో ఏర్పరచుకున్న లక్ష సాధన కోసం పాటుపడాలని కోరారు ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ బి. సులోచన రాణి అధ్యక్షత వహించి ప్రసంగించారు విద్యార్థులు తాము నిర్దేశించుకున్న లక్ష్యాన్ని సాధించుటకు అహర్నిశలు కృషి చేయాలని ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లా రాష్ట్రస్థాయిలో తమ కళాశాల ప్రతిభను చాటాలని కోరారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు గా ప్రిన్సిపాల్ రామలింగేశ్వరరావు, కల్పన, శంకర్ , డిగ్రీ కళాశాల ఇల్లందు ప్రిన్సిపాల్ వై. చిన్నప్పయ్య, విశిష్ట అతిథి ఖుర్షిద్అహ్మద్ , అధ్యాపకులు బసవమ్మ ,సత్యవతి, ముంతాజ్ అలీ, శంకర్రావు ,వేణుగోపాల్,శ్రీనివాసరావు ,యాకూబ్ ,వరలక్ష్మి ,ప్రమోద్ కుమార్ ,నాగేశ్వరరావు కార్యాలయ సిబ్బంది రవి,రమేష్ ,బుల్లారావు, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## సర్వే ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలి.హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య.



**సీకే న్యూస్ డిసెంబర్ 4 హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:**బుధవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం దేవునూరు, ముప్పారం పరిధిలో నోటిఫై చేసిన ఫారెస్ట్ భూముల సర్వేను ఆయా శాఖల అధికారులు చేపట్టిన సర్వే ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా సర్వే వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. నోటిఫై చేసిన ఫారెస్ట్ భూముల పరిధిలో ఎంత మంది రైతులు ఉన్నారు, ఎంత విస్తీర్ణం సాగవుతున్న వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సాగులో ఉన్న పలువురు రైతులు అక్కడికి రాగా కలెక్టర్ వారితో మాట్లాడారు.ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ సర్వేకు రైతులు సహకరించాలన్నారు. భూముల విషయంలో రైతులకు న్యాయం జరిగేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఫారెస్ట్ భూములు, రెవెన్యూ భూములు గుర్తించేందుకు చేపట్టిన సర్వేను ఆయా శాఖల అధికారులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, స్థానిక తహసీల్దార్ సదానందం, ఫారెస్ట్, సర్వే అధికారులు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులకు నాసా కిట్సల్ బహుకరణ



**సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం:**స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద గల శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో నసా కొరకు ప్రాజెక్టులు ప్రిపేర్ చేస్తున్న విద్యార్థులకు ఖమ్మం జిల్లాలోని కాకతీయ యూనివర్సిటీ పీజీ కాలేజ్ లో అసిస్టెంట్ ప్రొఫెసర్స్ గా పనిచేస్తున్న రాంబాబు మరియు కిరణ్ కుమార్ లు విద్యార్థులకు నాసా కిట్లు అందజేశారు.

అసిస్టెంట్ ప్రొఫెసర్ రాంబాబు మరియు కిరణ్ కుమార్ లు విద్యార్థులలోని సాంకేతిక నైపుణ్యాలను వెలికి తీయడానికి సైన్స్ ప్రాజెక్టు ఉపయోగపడతాయని తెలిపారు నాసా ప్రాజెక్టులు తయారు చేసిన విద్యార్థులను అభినందించారు. పాఠశాల యాజమాన్యానికి తమ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పీజీ కాలేజ్ అసిస్టెంట్ ప్రొఫెసర్స్ రాంబాబు మరియు కిరణ్ కుమార్ , శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీమతి శ్రీవిద్య, పాఠశాల ప్రిన్సిపాల్ పివిఆర్ మురళీమోహన్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి నివేదిత, డీన్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య వర్ధంతి వేడుకలు



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,డిసెంబర్ 04,** ఆర్యవైశ్యుల ఆణిముత్యం, మహాసభ మార్గదర్శకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి,మాజీ గవర్నరు కొణిజేటి రోశయ్య 3 వ వర్ధంతి ని పురస్కరించుకుని బుధవారం ఇల్లందు పట్టణంలోని స్థానిక 18 వ వార్డులో గల శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య కళ్యాణమండపం (సత్రం) నందు ఉదయం ఆర్యవైశ్య మహాసభ పట్టణ అధ్యక్షుడు అర్వపల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో రోశయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య గత ఐదు దశాబ్దాలకు పైగా ప్రజా జీవితంలో అనేక పదవులలో కొనసాగి ప్రజలకు ఎన్నో సేవలు అందించారన్నారు. ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా ఎంపీగా, మంత్రిగా, ముఖ్యమంత్రిగా చివరకు తమిళనాడు గవర్నర్ గా బాధ్యతలు నిర్వహించారు అన్నారు. ఏ పదవిలో కొనసాగి ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా మరియు నాలుగు పర్యాయాలు ఆర్థిక మంత్రిగా అసెంబ్లీలో 16 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన ఏకైక వ్యక్తి రోశయ్య అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి యెలుగూరి నగేష్ కుమార్, యువజన సంఘం అధ్యక్షుడు నరేంద్రుల అను,రామిడి శంకర్, బోనగిరి రమేష్, నాగరాజు, మామిడాల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణ భారతి ఒకేషనల్ జూనియర్ కళాశాలను సీజ్ చేయాలి...

- ఎస్ఎఫ్ఐ పెబ్బేరు మండల కార్యదర్శి ఆంజనేయులు డిమాండ్.



**పెబ్బేరు డిసెంబర్04 (సి కే న్యూస్)**పెబ్బేరు మండల కేంద్రంలోని స్వర్ణభారతి ఒకేషనల్ జూనియర్ కళాశాల ఇంటర్ బోర్డు నిబంధనలకు విరుద్ధంగా అనుమతి లేకుండా నడుస్తుండటంతో తక్షణమే కళాశాలన్ని సీజ్ చేసి కళాశాల యాజమాన్యంపై కేసులు నమోదు చేయాలని ఎస్ఎఫ్ఐ పెబ్బేరు మండలం కార్యదర్శి ఆంజనేయులు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా బుధవారం కళాశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడడం జరిగింది. ఈ విద్యా సంవత్సరం స్వర్ణ భారతి ఒకేషనల్ జూనియర్ కళాశాలకు ఇంటర్మీడియట్ బోర్డు అఫ్లియేషియన్ అనుమతి ఇవ్వలేదు. అయినప్పటికీ ఇంటర్ బోర్డు నిబంధనలను తుంగలో తొక్కి విద్యార్థుల ను అడ్మిషన్ తీసుకోవడం జరిగింది. దీంతో అనుమతి రాకపోవడంతో అటు అడ్మిషన్ సమయం ఇటు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల ఫీజు సమయం ముగించడం జరిగింది. దీంతో నూతనంగా చేరిన 22మంది విద్యార్థుల యొక్క బ్రతుకులు రోడ్డున పడిన పరిస్థితి ఉంది. కనుక ఇంటర్ బోర్డు అధికారులు తక్షణమే స్పందించి గుర్తింపు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న కళాశాలను తక్షణమే సీజ్ చేయాలని కళాశాల యాజమాన్యంపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ కళాశాలలో చేరిన విద్యార్థుల కు న్యాయం చేయాలని అన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవం

- ముఖ్య అతిథిగా పాల్గొన్నమేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి



**సీకే న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రము సేవకై ఈరోజు మేడ్చల్ నియోజకవర్గ షామీర్పేట్ మండలం తుర్కపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షులు మాజీ సర్పంచ్ జీడిపల్లి కవితా వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆరు పడకల ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి మేడ్చల్ నియోజకవర్గం ఇన్చార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు ఉదామరి నరసింహారెడ్డి హాజరయ్యారు ఈ సమావేశంలో సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఈ యొక్క ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎందరో పేద కుటుంబాలకు,ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు అలాగే రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో రాష్ట్రంలో విద్య వైద్యానికి ఎలాంటి కొరత ఉండదని సూచించారు ఈ యొక్క కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం అన్ని మండలాల మరియు మున్సిపల్ అధ్యక్షులు వైస్ ఎంపీపీలు మార్కెట్ కమిటీ చైర్మన్ డైరెక్టర్లు యువజన కాంగ్రెస్ నాయకులు తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరయ్యారు

# మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్ ఆధ్వర్యంలో కౌన్సిల్ సమావేశం

**జవహర్ నగర్ అభివృద్ధికై 280 కోట్ల కేటాయింపు**



**సి కె న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్ :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో మేయర్ దొంత గాని శాంత కోటేష్ గౌడ్ ఆధ్వర్యంలో కౌన్సిల్ సమావేశం ఈ సమావేశంలో జవహర్ నగర్ అభివృద్ధికై 250 కోట్లు కేటాయింపు ప్రతి డివిజన్ 10 లక్షలు చొప్పున గౌరవ కౌన్సిల్ ఆమోదం తెలపడం జరిగింది. పలు అభివృద్ధి కార్యక్రమాలకు మరియు నగర్ పారిశ్రామకు సిబ్బందికి మరియు నగర పరిశుభ్రతకు నిధులు మంజూరు చేయడం జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్నవారు డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా కార్పొరేటర్లు రోజా శ్రీనివాస్, లావణ్య సతీష్,శారద మనోధర్ రెడ్డి. ప్రేమల శ్రీనివాస్,లక్ష్మీ కృష్ణ గౌడ్, మేకల కావ్య, లలిత యాదవ్, సంగీత రాజశేఖర్, జిట్టా శివాని, నిహారిక, చిత్ర సుబ్రహ్మణ్యం, కుతాడి సాయి, పన్నగంటి బాబు, పల్లపు రవి, గొడుగు వేణు, జమాల్పూర్ నవీన్ కుమార్, రాజ్ కుమార్, గండి రామచందర్,కో ఆప్షన్ సభ్యులు ఫారుక్, కుతాడి శ్వేతా ముఖేష్, మరియు మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ రెడ్డి, డిఈ మాధవచారి, మేనేజర్ నాగేష్, మున్సిపల్ సిబ్బంది మరియు రెవెన్యూ అధికారులు హెచ్ డబ్ల్యూ ఎస్ మరియు ఎలక్ట్రిక్ డిపార్ట్మెంట్ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు

# ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు



- అక్రిడియేషన్ కలిగి ఉన్న జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కోసం అనువైన స్థలాన్ని గుర్తించాలి
- మున్సిపల్ కమిషనర్ కు సూచించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి
- చౌటుప్పల్ లో ప్రెస్ క్లబ్ కు స్థలం, జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కి జర్నలిస్టులు వినతి

**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్)డిసెంబర్ 4:**అక్రిడియేషన్ కలిగి ఉన్న జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు అనువైన స్థలాన్ని గుర్తించాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నరసింహారెడ్డి కి సూచించారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ, మండలంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ది చౌటుప్పల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దోనూరు రాంరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక వర్కింగ్ జర్నలిస్టులందరు కలిసి బుధవారం చౌటుప్పల్ కు వచ్చిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో రెండవ డివిజన్ కేంద్రమైన చౌటుప్పల్ పట్టణంలో వర్కింగ్ జర్నలిస్టుల సౌకర్యార్థం ప్రెస్ క్లబ్ ఏర్పాటు కోసం 5 గుంటల ప్రభుత్వ స్థలమును కేటాయించాలని, వర్కింగ్ జర్నలిస్టులకు ఒక్కొక్కరికి 250 గజాల ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, అన్ని రహదారులలో ఏర్పాటు చేసిన టోల్ ప్లాజాల వద్ద జర్నలిస్టుల వాహనాలకు టోల్ ఫీజు మినహాయించాలని వారు ఎమ్మెల్యే కు అందజేసిన వినతి పత్రంలో కోరారు. మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు మాట్లాడుతూ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రెస్ క్లబ్ స్థలం సమస్యను, ఇండ్ల స్థలాల సమస్యను ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు గతంలో తమరు హామీ ఇచ్చినట్లుగా ఎమ్మెల్యే కు మున్సిపల్ చైర్మన్ రాజు గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని, చౌటుప్పల్ పట్టణంలో ప్రెస్ క్లబ్ ఏర్పాటు కోసం స్థలం, అక్రిడేషన్ కలిగి ఉన్న జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు అనువైన స్థలాన్ని గుర్తించాలని మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నరసింహారెడ్డి కి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సూచించారు. జర్నలిస్టులందరికీ ఇంటి నిర్మాణం కోసం ఒక్కొక్కరికి సుమారు 200 గజాల స్థలం లేదా ఇండ్లు నిర్మించి ఇచ్చి జర్నలిస్టుల కాలనీని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి హామీ ఇచ్చారు. ది ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దోనూరు రాంరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీలో, మండలంలో వివిధ పత్రికలలో పనిచేస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణి చేసిన %మీూ% డాక్టర్ మట్టా రాగమయి దయానంద్



**సి కె న్యూస్ ప్రతినిధి:** వేంసూర్ రైతు వేదిక - వేంసూరు మండలం పరిధిలోని కళ్యాణ లక్ష్మి 45 చెక్కులు మరియు షాదీ ముబారక్ చెక్కులు 3 మొత్తం 48 చెక్కులు 48,05,568 రూపాయలు విలువ గల చెక్కులను లబ్ధిదారులకు అందించిన సత్తుపల్లి నియోజకవర్గం %మీూ% శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కళ్యాణ లక్ష్మి చెక్కులు మంజూరు అర్హులు గల ప్రజలు అందరికి కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలు అందుతాయి అని %మీూ% గారు తెలిపారు. మరెన్నో కాంగ్రెస్ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరే దిశగా ప్రభుత్వం ప్రణాళిక లు రూపొందిస్తుంది సర్వే లు పూర్తి కాగానే త్వరలో ఇందిరమ్మ ఇల్లు 2 లక్షలు రుణమాఫీ, సన్న రకం ధాన్యం కు క్వింటాకు 500 రూపాయలు బోనస్ తో రైతు సోదరులకు అందుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం పేద ప్రజల ప్రభుత్వం ఆరోగ్య శ్రీ తో పేద ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు, అత్యవసరం అయినా వైద్యం అందుతుంది అని %మీూ% డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తెలిపారు

ఈ కార్యక్రమం లో సత్తుపల్లి %ూవీజ% వైస్ చైర్మన్ గొర్ల వెంకటప్ప రెడ్డి, వేంసూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి, %వీ=ా%, వేంసూరు మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, లబ్ధిదారులు,మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు..

# ఇ.ఎస్.ఐ. డిస్పెన్సరీ కమ్ బ్రాంచ్ ఆఫీస్ ను ప్రారంభించిన తెలంగాణ ఇ.ఎస్.ఐ. ప్రాంతీయ డైరెక్టర్ గౌమింతంగ్ గాంగ్టే



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, డిసెంబర్-4:**ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇ.ఎస్.ఐ. కవరేజి కార్మికుల సౌకర్యార్థం ఖమ్మం వెజిటబుల్ మార్కెట్ రోడ్ లోని రాపర్తినగర్ ప్రాంతంలో గల బిఎస్ఎన్ఎల్ భవన ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ఇ.ఎస్.ఐ. డిస్పెన్సరీ కమ్ బ్రాంచ్ కార్యాలయాన్ని తెలంగాణ ఇ.ఎస్.ఐ. ప్రాంతీయ డైరెక్టర్ గౌమింతంగ్ గాంగ్టే బుధవారం ప్రారంభించారు.

ఉమ్మడి ఖమ్మం జిల్లా కార్మికులు వైద్య, అనారోగ్య, ప్రసూతి, వృత్తిపరమైన ప్రమాదాలు, శాశ్వత వైకల్యం, డిపెండెంట్ ప్రయోజనాలు పొందవచ్చని ప్రాంతీయ డైరెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో బిఎస్ఎన్ఎల్ డిజిఎం డి. శ్రీనివాసరావు, ఇ.ఎస్.ఐ. డిప్యూటీ డైరెక్టర్లు మహేష్ నాదల, మారేంరెడ్డి వినయ్, వేద ప్రకాష్, సూపరింటెండెంట్ డి. రఘునాథ, బ్రాంచ్ మేనేజర్ జి. సాయి కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ టైర్ కింద పడి చిన్నారి మృతి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 04,**భద్రాద్రి జిల్లా, ఆళ్లపల్లి ముక్కుపచ్చలారని చిన్నారి ట్రాక్టర్ మధ్య టైర్ కింద పడి మృతి చెందిన ఘటన ఆళ్లపల్లి మండలం అనంతోగులో చోటుచేసుకుంది. అనంతోగు గ్రామానికి చెందిన గలిగే నరేష్ కృష్ణవేణి దంపతుల కుమార్తె కిరణ్య బుధవారం నాడు నానమ్మ మొక్కజొన్న కూలికి వెళుతుండగా ఆమెతోపాటు చిన్నారి కిరణ్య కూడా ట్రాక్టర్ పై కలిసి వెళ్ళింది. ఈ నేపథ్యంలో ట్రాక్టర్ పై కూర్చున్న చిన్నారి కిరణ్య ప్రమాదవశాత్తు జారి ట్రాక్టర్ పై నుండి కింద పడిపోయింది. దీనితో చిన్నారి తలపై నుంచి ట్రాక్టర్ మధ్య టైరు ఎక్కిపోవడం తో అక్కడికక్కడే మృతి చెందింది. చిన్నారి పట్ల నిర్లక్ష్యం వహించడమే ఈ ప్రమాదానికి దారితీసింది అని పలువురు అనంతోగు ప్రజలు వాపోతున్నారు. ఈ దుర్ఘటన తో అనంతోగులో విషాదఛాయలు అలుముకున్నాయి.

# గ్రామీణ డాక్ సేవక్ (జీడీఎస్)ఉద్యోగాల ఎంపికలో తెలంగాణ అభ్యర్థులకు న్యాయం చేయాలి

- పదో తరగతిలో గ్రేడ్ పాయింట్ల కారణంగా.. ఎంపికల్లో అన్యాయం జరుగుతోంది
- మా తెలంగాణ వారికి దక్కాల్సిన పోస్టులు.. ఇతర రాష్ట్రాలకు వెళుతున్నాయి..
- పున: పరిశీలన చేయాలని
- ఢిల్లీలో పోస్టల్ శాఖ కార్యదర్శి కి విన్నవించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

**సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం:** తెలంగాణలో గ్రామీణ డాక్ సేవక్ (జీడీఎస్) పోస్టల్ శాఖ ఉద్యోగాలకు 95శాత%శీ% తెలంగాణ రాష్ట్రంలోని స్థానిక అభ్యర్థులనే ఎంపిక చేయాలని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి కోరారు. ఈ మేరకు ఢిల్లీలో పోస్టల్ శాఖ కార్యదర్శి వందిత కౌల్ కు బుధవారం ఢిల్లీలోని పోస్టల్ శాఖ ప్రధాన కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. పదవ తరగతిలో గ్రేడ్ వల్ల జరుగుతున్న నష్టాన్ని వివరించారు.

తెలంగాణ (సర్కిల్)లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి.. అనుసరించాల్సిన విధానాలపై పలు సూచనలు చేశారు. స్థానికంగా తెలుగు చదివినవారు అర్హులని, గ్రేడింగ్ విధానం వల్ల తపాలా శాఖ ఎంపికల్లో.. తెలంగాణ వారికి పూర్తిస్థాయిలో న్యాయం జరగడం లేదని తెలిపారు. పదో తరగతిలో గ్రేడింగ్ కాకుండా.. మార్కులు ఇస్తున్న ఇతర రాష్ట్రాల వారికి ఆ పోస్టులు దక్కుతున్నాయని, గత ఎంపికల్లో ఇలానే జరిగిందని వివరించారు. ఇటీవల ప్రకటించిన ఫలితాల్లో.. 747 మంది తెలంగాణేతరులు ఎంపికయ్యారని తెలిపారు. పున: పరిశీలన చేసి.. మా తెలంగాణ రాష్ట్రంలోని అర్హులందరికీ 95శాతం తపాల శాఖలో ఉద్యోగ అవకాశాలు లభించేలా చూడాలని ఈ సందర్భంగా విన్నవించారు.



CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక
గురువారం | తెలంగాణ
5 డిసెంబర్ 2024
cknews@gmail.com
CINEMA NEWS
Follow: @cknews

# శారీరక, మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడతాయి..

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ప్రభుత్వ పాఠశాలల్లోనే క్రీడలకు ప్రాధాన్యత ఉంది
- విద్యార్థులు క్రీడల్లో రాణించాలి.. పతకాలు సాధించాలి
- బీసీ వసతి గృహ విద్యార్థుల జిల్లా స్థాయి క్రీడా పోటీల విజేతలకు బహుమతులు అందించిన కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, డిసెంబర్- 4:** క్రీడల్లో గెలుపోటములు సహజమని, క్రీడాస్ఫూర్తితో ఆడిన వారే భవిష్యత్‌లో రాణిస్తారని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో వసతిగృహాల విద్యార్థిని, విద్యార్థులకు జిల్లా స్థాయిలో నిర్వహించిన క్రీడల్లో విజేతలకు బహుమతుల ప్రదానంలో జిల్లా కలెక్టర్ పాల్గొని, విజేతలకు, జ్ఞాపికలు బహుమతులను ప్రదానం చేసి విద్యార్థులను అభినందించారు.

అనంతరం విద్యార్థిని, విద్యార్థులతో కలెక్టర్ ముఖాముఖీ ముచ్చటించారు..

మీ అందరికీ అన్నగా చెప్పుతున్న అంటూ కలెక్టర్ మాట్లాడారు.. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు క్రీడల్లో రాణించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించాలన్నారు.

విద్యార్థులను పోటీ ప్రపంచంలో పోటీపడేలా ఉపాధ్యాయులు చదువుతోపాటు క్రీడల్లో రాణించేలా ప్రోత్సహించాలని సూచించారు. బాల బాలికలు ఆత్మవిశ్వాసంతో చదువు పైన శ్రద్ధ పెట్టి లక్ష్యం లో విజయం సాధించాలన్నారు. నేటి తరం విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా ముఖ్యమేనన్నారు.

పాఠశాల స్థాయిలోనే బాలికలు ఖోఖో, వాలీబాల్, కబడ్డీ తదితర క్రీడల్లో రాణించడం అభినందనీయమన్నారు. క్రీడా ప్రతిభను బయటి ప్రపంచానికి పరిచయం చేసేందుకు క్రీడా పోటీలను నిర్వహించి ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. కేవలం ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మాత్రమే క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, నాకు కూడా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులంటే మక్కువ ఎక్కువని తెలిపారు.

క్రీడల ప్రాముఖ్యత ఎలా ఉంటుందో తనకు తెలుసునని కలెక్టర్ అన్నారు.

క్రీడలు ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. విజేతలకు పతకాలు అందజేసి, జ్ఞాపికలు అందజేసి అభినందించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, జిల్లా క్రీడలు, యువజన సర్వీసుల అధికారి సునీల్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన 108 వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు




**సికె న్యూస్, పినపాక నియోజకవర్గం డిసెంబర్ 4,**
ఎన్నికల సమయంలో మండల ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం 108 వాహనాన్ని మంజూరు చేయించానని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం పినపాక మండల పరిధిలోని జానంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 108 అంబులెన్స్ వాహనాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైద్యం ఆరోగ్యానికి పెద్దపీట వేస్తుందన్నారు. అత్యవసర సమయాల్లో 108 కు ఫోన్ చేసి సేవలను సద్వినియోగం చేసుకొని ప్రాణాలు కాపాడుకోవాలని తెలిపారు. మండలానికి 108 సేవలు అందుబాటులోకి రావడంతో మండల అభివృద్ధిలో మరో ముందడుగు పడిందన్నారు. 24 గంటలు 108 సదుపాయం అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అద్దంకి నరేష్, ఎంపీడీవో రామకృష్ణ, ఎంపీ ఓ వెంకటేశ్వరరావు, డాక్టర్ శృతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామనాథం, కాంగ్రెస్ నాయకులు పేరం వెంకటేశ్వర్లు,గంగిరెడ్డి వెంకటరెడ్డి, గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, బండారు సాంబ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# చౌటుప్పల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా రాచకొండ భార్గవ్



**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్) డిసెంబర్ 4:** చౌటుప్పల్ మండలం ధర్మోజి గూడెం గ్రామానికి చెందిన రాచకొండ భార్గవ్ బుధవారం యువజన కాంగ్రెస్ రాష్ట్ర కమిటీ విడుదల చేసిన ఫలితాలలో చౌటుప్పల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా 933 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఈ సందర్భంగా రాచకొండ భార్గవ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి, మునుగోడు ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్ కి, జెడ్పీటిసి చిలుకూరు ప్రభాకర్ రెడ్డికి, ఎంపీపీ తాడూరు వెంకట్ రెడ్డికి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డికి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్ కి, మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ కి, మండల నాయకులకు వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులకు నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# రైతు రాజ్యమే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వ ధ్యేయం..




- కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల పేదలకు న్యాయం జరుగుతుంది..
- ఘనంగా నూతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం..
- రైతు బాంధవుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు..
- సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం..
- ప్రజా పాలన విజయోత్సవ సంబరాలలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు
- బాణసంచా కాల్చి భారీ ర్యాలీతో ఘన స్వాగతం పలికిన కరకగూడెం మండల కాంగ్రెస్ శ్రేణులు..

**సి కె న్యూస్, పినపాక నియోజకవర్గం డిసెంబర్ 4,**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ అధ్యక్షతన నిర్వహించిన ప్రజా పాలన విజయోత్సవ సంబరాలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు అభిమాన నేత పాయం వెంకటేశ్వర్లు. బాణసంచా కాల్చి భారీ ర్యాలీతో ఘన స్వాగతం పలికిన మండల కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు. ఈ సందర్భంగా నూతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి, రైతు బాంధవుడు తెలంగాణ టైగర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.

అదేవిధంగా స్వయం సహాయక సంఘాలకు 1,00,00,000 కోట్ల రూపాయల చెక్కును అందజేశారు.

అనంతరం వారు నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ, రైతు రాజ్యమే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని, ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ పాలనలోనే రైతులకు సముచిత ప్రాధాన్యం ఉంటుందని ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంది అని అన్నారు. అందరి కష్టంతో ఎన్నికల్లో విజయకేతనం ఎగరవేశామని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని అన్నారు.

ప్రజా ప్రభుత్వం ఏర్పాటుఅయి ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవ సంబరాలు నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం మాయ మాటలతో దొంగ హామీలతో తెలంగాణ ప్రజలందరినీ మోసం చేశారని మండిపడ్డారు.

గతంలో ఎప్పుడు లేని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారన్నారు.

ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు ఆరు గ్యారెంటీలు అమలు చేసి చూపిస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వాన్నిదని కనుకనే ప్రజాపాలన విజయోత్సవ సంబరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

తెలంగాణ రాష్ట్ర మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్లు ఉచిత కరెంటు, 500 గ్యాస్ సిలిండర్, రైతుల ఏక కాలంలో 2 లక్షల రుణమాఫీ, వరి ధాన్యానికి కింటాక్ 500 రూపాయలు బోనస్, రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా 10 లక్షలు వరకు, నిరుద్యోగులకు ఉద్యోగాలు పథకాలను అమలు చేశామని,

అదేవిధంగా ఇందిరమ్మ ఇల్లు, గృహలక్ష్మి పథకంలో భాగంగా అర్హులైన ప్రతి మహిళలకు నెలకు 2500 రూపాయలు ఆర్థిక సహాయం, వృద్ధులకి 4000 రూపాయలు నెలవారి పింఛను, అర్హులైన వారికి కళ్యాణ్ లక్ష్మి తులం బంగారం పథకాల అమలకు ప్రణాళికలు సిద్ధమయ్యాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న అభివృద్ధి ఇస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓరవలేక బిఆర్ఎస్ నాయకులు కల్లబొల్లి కబుర్లు చెబుతూ పార్టీపై నాయకులపై ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు..

పినపాక నియోజకవర్గంలో ఈ ఏడాదిలోనే ఏడు మండలాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలను పథకాలను ప్రజలకు అందజేయడం జరిగిందని పినపాక నియోజకవర్గాన్ని రాష్ట్రం లోనే నెంబర్ వన్ గా తీర్చిదిద్దుతనని తెలిపారు. అదేవిధంగా మండలంలో ఉన్న 16 పంచాయతీలను అభివృద్ధి చేసే బాధ్యత నాది అని హామీ ఇస్తూ, ఇక్కడ కూడా మండల ప్రజలకు తన జీవిత ఆశయం అయినా పులుపు బొంత ప్రాజెక్టుని పూర్తి చేస్తానని మాట ఇచ్చారు.. అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికి పోడుభూమి పట్టాలు ఇస్తామని భరోసా కల్పించారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కష్టపడిన ప్రతి కుటుంబానికి అండగా ఉంటానని ప్రతి ఒక్కరికి పార్టీలో గౌరవం దక్కుతుందని, పంచాయతీ ఎన్నికల్లో ప్రతి పంచాయతీని గెలిపించుకోవడం కోసం ఎన్నికలు ఎప్పుడు వచ్చినా విజయకేతనం ఎగరవేసేందుకు ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఎల్లప్పుడూ ప్రజాక్షేత్రంలో ఉండాలని ఎటువంటి సమస్య వచ్చిన నా దృష్టికి తీసుకురావాలని తెలిపారు. చివరగా నన్ను భారీ మెజార్టీతో గెలిపించి మరొకసారి సేవ చేసే అవకాశం ఇచ్చిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక శిరస్సు వంచి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో

మాజీ సర్పంచులు తోలెం నాగేశ్వరరావు, పోలేబోయిన శ్రీవాణి తిరుపతయ్య, వట్టం సమ్మక్క, కుంజ వసంతరావు, మోకాళ్ళ పాపారావు, మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగ బండి వెంకటేశ్వర్లు, మండల మహిళా అధ్యక్షురాలు చందా వెంకటరత్నమ్మ, మండల నాయకులు ఎర్ర సురేష్, మండల కార్యదర్శి షేక్ రఫీ సీనియర్ నాయకులు ఎట్టి నరసయ్య, వాసిరెడ్డి నేతాజీ, కొర్స బుచ్చయ్య,జట్ల సత్యం,మండల నాయకులు జలగం కృష్ణ, బరపటి వెంకన్న, పడిగా సమ్మయ్య,అత్తే సారయ్య,కోరం వెంకటేశ్వర్లు,వట్టం చుక్కయ్య, దొంతు మల్లయ్య, గాంధర్ల రామనాథం,
కార్యకర్తలు,మహిళలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# భూకంపంతో ఇల్లు ధ్వంసమయిందని తహశీల్దార్ వనజాకు వినతి



**తల్లాడ డిసెంబర్ 4 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :** ప్రకృతి వైపరీత్యం కారణంగా భూకంపం వచ్చి తన ఇల్లు ధ్వంసం అయిందని తల్లాడ మండలంలోని బిల్లుపాడు గ్రామానికి చెందిన నారపోగు అక్కమ్మ అనే వృద్ధురాలు బుధవారం ఖమ్మంజిల్లా తల్లాడ తహశీల్దార్ వనజకు వినతిపత్రం అందించారు. ఉదయం 7 గంటల 27 నిమిషాలకు తాను ఇంట్లో ఉండగా అకస్మాత్తుగా భూకంపం రావడంతో ఇంటి పెచ్చులు ఊడి మీద పడ్డాయని వినతిలో పేర్కొంది. అదేవిధంగా ఇంట్లో ఉన్న వంట సామాగ్రి కిందపడి పోయాయని, ఆందోళనతో బయటకు పరుగులు తీసినట్లు వినతిలో పేర్కొన్నారు. ప్రకృతి వైపరీత్యం కారణంగా తనకు నష్టం జరిగిందని, ప్రభుత్వం దయవుంచి ఆదుకోవాలని తహసిల్దార్ కు విజ్ఞప్తి చేశారు. స్పందించిన తహసిల్దార్ విచారణ చేసి ఉన్నతాధికారులకు పంపిస్తామని అన్నారు.

# అనుమతుల్లేని ఇసుక ట్రాక్టర్ పట్టివేత




**పెబ్బేరు డిసెంబర్04 (సి కే న్యూస్)** ఎలాంటి అనుమతులు లేకుండా మండలంలోని రంగాపురం గ్రామ శివారులోని గుర్రంగడ్డ వెళ్లే దారిలో అక్రమంగా తరలిస్తున్న నాలుగు ఇసుక ట్రాక్టర్లను అధికారులు పట్టుకున్నారు. తహసీల్దార్ లక్ష్మీ ఆదేశాల మేరకు ట్రాక్టర్లను పట్టుకొగా 3ట్రాక్టర్లకు అన్ లైన్ అనుమతులు ఉన్నాయని,ఒక ట్రాక్టర్ (%ూ32ు%8983)కు ఎలాంటి అనుమతులు లేవని అట్టి ట్రాక్టర్ ను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు మండల గిర్దవరీ గురువయ్య బుధవారం తెలిపారు. అక్రమంగా ఇసుక తరలిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

# యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా రాచకొండ భార్గవ్ విజయాన్ని కాంక్షిస్తూ విజయోత్సవ సంబరాలు



**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్) డిసెంబర్ 4:** బుధవారం తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికలలో చౌటుప్పల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా రాచకొండ భార్గవ్ బుధవారం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా తన సొంత గ్రామమైన ధర్మోజీగూడెం గ్రామంలో గ్రామ యువకులు రాచకొండ భార్గవ్ విజయాన్ని కాంక్షిస్తూ సంతోషం వ్యక్తం చేస్తూ బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు దాసరి గణేష్, యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు డాకోజి సతీష్, వంగూరి సురేష్ ఊదరి రవి ఐతరాజు శ్రీకాంత్ ఐతరాజు శివ బత్తుల వినోద్ జంగం సందీప్ ఐతరాజు సాయి తేజ జంగం కిరణ్ ఏనుగు నవీన్ రెడ్డి ఐతరాజు విగ్నేష్ ఐతరాజు చందు ఐతరాజు సన్నీ గునుగంటి హన్స నయ్ తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బాక నియోజకవర్గం, యూత్ అధ్యక్షులు సయ్యద్ ఉస్సాముద్దీన్ చేగుంట యూత్ అధ్యక్షులు మోహన్ నాయక్

**హర్షం వ్యక్తం చేసిన మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్**



**డిసెంబర్ 05 (సీ కే న్యూస్) చేగుంట :** మెదక్ జిల్లా దుబ్బాక నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా సయ్యద్ సాముద్దీన్ , చేగుంట యూత్ అధ్యక్షులు మోహన్ నాయక్, వారు మాట్లాడుతూ మా ఇద్దరినీ గెలుపు కు సహకరించిన దుబ్బాక నియోజకవర్గం, ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి, దుబ్బాక,మరియు చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ కమిటీ సభ్యులకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కి కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు వారు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, సినియర్ నాయకులు, ఉపాధ్యక్షులు మసాయి పేట్ శ్రీనివాస్ జనరల్ సెక్రటరీ కొండి శ్రీనివాస్, సాబ్ ర్,సయ్యద్ ఉస్సాముద్దీన్, మోహన్ నాయక్, సినియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు,

# కుమారుడు రిసెప్షన్ కు హాజరుకావాలని మంత్రి తుమ్మలకు కార్డు అందించిన పసుమర్తి పుల్లారావు..



**తల్లాడ, డిసెంబర్ 4 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :** ఈనెల 9వ తేదీన ఖమ్మంలో జరిగే తన కుమారుడు వరుణ్, సాయి కస్తూరి హారిక రిసెప్షన్ వేడుకకు హాజరుకావాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు తల్లాడకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త పసుమర్తి పుల్లారావు కార్డును అందించారు. 9వ తేదీన ఖమ్మం లోని మొగిలి పాపిరెడ్డి కన్వెన్షన్ హాల్ లో రాత్రి జరిగే వేడుకకు రావాలని విజ్ఞప్తి చేశారు. దీంతో మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఖమ్మంకు చెందిన పలువురు వ్యాపారవేత్తలు, కుటుంబ సభ్యులు ఉన్నారు.

# కుమారుడు రిసెప్షన్ కు హాజరుకావాలని మంత్రి తుమ్మలకు కార్డు అందించిన పసుమర్తి పుల్లారావు..

**తల్లాడ, డిసెంబర్ 4 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :** ఈనెల 9వ తేదీన ఖమ్మంలో జరిగే తన కుమారుడు వరుణ్, సాయి కస్తూరి హారిక రిసెప్షన్ వేడుకకు హాజరుకావాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు తల్లాడకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త పసుమర్తి పుల్లారావు కార్డును అందించారు. 9వ తేదీన ఖమ్మం లోని మొగిలి పాపిరెడ్డి కన్వెన్షన్ హాల్ లో రాత్రి జరిగే వేడుకకు రావాలని విజ్ఞప్తి చేశారు. దీంతో మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఖమ్మంకు చెందిన పలువురు వ్యాపారవేత్తలు, కుటుంబ సభ్యులు ఉన్నారు.